ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -200 | పేజీలు - 8 వెల - 03/- | బుధవారం 29 అక్టోబర్ 2025

## తుమ్మిడిహట్టి నుంచి సుందిళ్ల వరకు నీటి తరలింపు

80టీఎంసీల నీటిని తరలించేందుకు ప్రణాళికలు

చేపట్టాల్సిన ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష



## ట్రంప్‌కు నోబెల్ శాంతి బహుమతి..

### నామినేట్ చేయనున్న జపాన్!

**టోక్యోలో ప్రధాని సనే టకైచీతో ట్రంప్ భేటీ సందర్భంగా ప్రకటన**

**థాయ్‌లాండ్-కంబోడియా, గాజా శాంతి ఒప్పందాల ఘనత ట్రంప్‌దేనన్న జపాన్ ప్రధాని**

**ఇప్పటికే ట్రంప్‌ను నామినేట్ చేసిన ఇజ్రాయెల్, పాకిస్థాన్, కంబోడియా వంటి దేశాలు**

**కీలక ఖనిజాలపై అమెరికా, జపాన్ మధ్య ఒప్పందం**



ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి బహుమతికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను నామినేట్ చేసే దేశాల జాబితాలో జపాన్ కూడా చేరనుంది. ప్రస్తుతం ఆసియా పర్యటనలో ఉన్న ట్రంప్‌కు మద్దతు తెలుపుతున్నట్లు జపాన్ ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు వైట్‌హౌస్ ఒక ప్రకటన విడుదల చేసింది**మిగతాది** 2లో...

## 8వ పే కమిషన్ కు కేంద్రం ఓకే

### కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు, పెన్షన్ల పెంపుపై సిఫార్సులు




**నియామకం జరిగిన 18 నెలల్లోగా కమిషన్ నివేదిక సమర్పణ**

**సుమారు 50 లక్షల ఉద్యోగులు, 65 లక్షల మంది పెన్షనర్లకు ప్రయోజనం**

**2026 జనవరి 1 నుంచి సిఫార్సులు అమల్లోకి వచ్చే అవకాశం**

**అక్టోబర్28 (రిపబ్లిక్ న్యూస్)**కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఇది శుభవార్త. లక్షలాది మంది ఎదురుచూస్తున్న 8వ కేంద్ర వేతన సంఘం (8%ష్ట్ర జవత్‌త్తీఖ్రీ ్రాఖఎ జశీఎఎఱంంఱశీఅ%) ఏర్పాటుకు మార్గం సుగమమైంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన మంగళవారం సమావేశమైన కేంద్ర కేబినెట్.. 8వ వేతన సంఘం ఏర్పాటుకు సంబంధించిన విధివిధానాలకు (%ఱవతీఎం శీట =వటవతీవఅషవ%) ఆమోదముద్ర వేసింది. దీంతో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు, పెన్షనర్ల చెల్లింపుల పెంపుపై ఈ కమిషన్ త్వరలో తన పనిని ప్రారంభించనుంది.

# తీరం దాటిన మొంథా తుఫాన్



**గంటకు 9నుంచి 110 కిమీ వేగంతో గాలులు**

**అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక**

**-అమరావతి వాతావరణ శాఖ వెల్లడి**

అమరావతి,**అక్టోబర్28 (రిపబ్లిక్ న్యూస్)** ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడకు సమీపంలో మొంథా తుపాన్ తీరాన్ని తాకిందని అమరావతి ఐఎండీ ప్రకటించింది. పూర్తిగా తీరాన్ని దాటేందుకు మూడు నుంచి నాలుగు గంటలు సమయం పట్టే అవకాశం ఉందని పేర్కొంది. తీరాన్ని దాటే సమయంలో గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని స్పష్టం చేసింది. కాకినాడ-మచిలీపట్నం మధ్య మొంథా తుపాన్ తీరాన్ని తాకిందని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వెల్లడించారు. గడిచిన 6 గంటల్లో గంటకు 17 కి.మీ వేగంతో తుపాన్ కదిలిందని పేర్కొన్నారు. ప్రస్తుతానికి మచిలీపట్నానికి 120 కిమీ, కాకినాడకి 110 కిమీ, విశాఖపట్నానికి 220 కిమీ దూరంలో కేంద్రీకృతమైందని తెలిపారు.**మిగతాది** 2లో...

## లీడర్ నుంచి కేడర్ వరకు అంతా అక్కడే

### కూటమి నేతలకు చంద్రబాబు ఆదేశం

### -మొంథా తుఫాన్ నేపథ్యంలో సమీక్ష



## మాజీ మంత్రి హరీశ్ రావుకు పితృవియోగం





● **హరీశ్ రావు తండ్రి సత్యనారాయణ రావు కన్నుమూత**

● **హరీశ్ రావు కుటుంబానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రగాఢ సానుభూతి**

● **పార్టీలకు అతీతంగా రాజకీయ ప్రముఖుల సంతాపం**

● **తన బావ పార్థివదేహానికి పుష్పాంజలి ఘటించిన బీఆర్ఎస్ అధినేత**

హైదరాబాద్,**అక్టోబర్28 (రిపబ్లిక్ న్యూస్)**
మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే టి. హరీశ్ రావు ఇంట తీవ్ర విషాదం నెలకొంది. ఆయన తండ్రి సత్యనారాయణ రావు (95) మంగళవారం ఉదయం హైదరాబాద్‌లోని తన నివాసంలో కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన, చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఈ వార్త తెలియగానే ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంఓ) అధికారిక ఎక్స్ ఖాతా ద్వారా సంతాప సందేశాన్ని విడుదల చేసింది. "మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యుడు టీ హరీశ్ రావు గారి తండ్రి సత్యనారాయణ రావు గారి మరణం పట్ల ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు తీవ్ర సంతాపం తెలిపారు.**మిగతాది** 2లో...

## శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలకు పవన్ కళ్యాణ్ కి ఆహ్వానం

**ఉప ముఖ్యమంత్రికు ఆహ్వాన పత్రికను అందజేసిన మేనేజింగ్ ట్రస్టీ శ్రీ రత్నాకర్**

**ప్రధాని నరేంద్ర మోదీ తోపాటు వేడుకల్లో పాల్గొంటానన్న శ్రీ పవన్ కళ్యాణ్**

**పుట్టపర్తిలో రోడ్ల నిర్మాణానికి అదనంగా రూ. 30 కోట్లు మంజూరు**

అమరావతి,**అక్టోబర్28 (రిపబ్లిక్ న్యూస్)**
భగవాన్ శ్రీ సత్యసాయి శత జయంతి ఉత్సవాలకు హాజరు కావాలని ట్రస్ట్ బోర్డు సభ్యులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారిని ఆహ్వానించారు. సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టి రత్నాకర్ ఇతర సభ్యులు మంగళవారం క్యాంపు కార్యాలయంలో పవన్ కళ్యాణ్ కి ఈ మేరకు ఆహ్వాన పత్రికను అందజేశారు.



## మావోయిస్టు అగ్రనేత బండి సరెండర్

**తెలంగాణ డీజీపీ సమక్షంలో లొంగిపోయిన బండి ప్రకాశ్**

**45 ఏళ్లుగా మావోయిస్టు పార్టీలో క్రియాశీలకం**

**మంచిర్యాల జిల్లా మందమర్రిలో జన్మించిన ప్రకాశ్**




2లో.

## సినీ కార్మికులకు ప్రభుత్వం అండ

**సినీకార్మిక సంఘం సన్మాన సభలో సీఎం రేవంత్ రెడ్డి**

హైదరాబాద్,,**అక్టోబర్28 (రిపబ్లిక్ న్యూస్)**
ప్రపంచ సినీ పరిశ్రమకు హైదరాబాద్ నగరం వేదిక కావాలనేది తన సంకల్పమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. సినీ కార్మికుల సమాఖ్య ఆధ్వర్యంలో యూసుఫ్‌గూడ పోలీస్ గ్రౌండ్స్‌లో సీఎం రేవంత్‌రెడ్డికి సన్మాన సభ జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. యూసుఫ్‌గూడలో నిర్వహించిన సినీ కార్మికుల అభినందన సభలో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సినీ కార్మికుల సంక్షేమంపై సీఎం పలు కీలక హామీలు ఇచ్చారు. కృష్ణా నగర్‌లో మూడు నుంచి నాలుగు ఎకరాల్లో కార్మికుల పిల్లల కోసం **మిగతాది** 2లో...



# మాజీ మంత్రి హరీశ్ రావుకు పితృవియోగం

**(మొదటి పేజీ తరువాయి)**

వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థించారు. హరీశ్ రావు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు" అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.సత్యనారాయణ రావు రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి. ఆయన మరణవార్త తెలియగానే బీఆర్ఎస్ అధినేత కే. చంద్రశేఖర్ రావుతో పాటు పలువురు పార్టీ నేతలు, వివిధ పార్టీలకు చెందిన రాజకీయ ప్రముఖులు, కార్యకర్తలు సోషల్ మీడియా వేదికగా సంతాపం ప్రకటిస్తున్నారు. హరీశ్ రావు నివాసానికి వెళ్లి ఆయన కుటుంబాన్ని పరామర్శించేందుకు పలువురు నేతలు సిద్ధమవుతున్నారు.సత్యనారాయణ రావు అంత్యక్రియలు సాయంత్రం హైదరాబాద్ ఫిల్మ్ నగర్‌లోని మహాప్రస్థానంలో నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి హరీశ్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు ఈ తెల్లవారుజామున తుదిశ్వాస విడిచిన సంగతి తెలిసిందే. ఆయన భౌతికకాయానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నివాళులర్పించారు.



కోకాపేటలోని క్రిన్స్‌విల్లాస్‌లో ఉన్న సత్యనారాయణ రావు పార్థివ దేహానికి ఆయన పుష్పాంజలి ఘటించారు. అనంతరం హరీశ్ రావును, ఆయన తల్లి, తన ఏడో సోదరి అయిన లక్ష్మిని కేసీఆర్ పరామర్శించారు.సత్యనారాయణ రావు, కేసీఆర్‌కు స్వయానా బావ అవుతారు. ఈ సందర్భంగా తన బావతో ఉన్న అనుబంధాన్ని కేసీఆర్ గుర్తుచేసుకున్నారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సత్యనారాయణ రావు మృతి



వార్త తెలిసిన వెంటనే కేసీఆర్ ఫోన్‌లో హరీశ్ రావుతో మాట్లాడి ధైర్యం చెప్పిన విషయం తెలిసిందే.అదే విధంగా, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా సత్యనారాయణ రావు భౌతికకాయానికి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన పార్థివదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కూడా సత్యనారాయణ రావుకు నివాళులర్పించి, హరీశ్ రావు కుటుంబాన్ని పరామర్శించారు.

# 8వ పే కమిషన్ కు కేంద్రం ఓకే

**హైదరాబాద్,,అక్టోబర్28 (రిపబ్లిక్ న్యూస్)**

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఇది శుభవార్త. లక్షలాది మంది ఎదురుచూస్తున్న 8వ కేంద్ర వేతన సంఘం (8%ష్ట్ర జవత్‌త్షుశ్రీ ూఖఎ జశీఎఎఱంంఱశీఅ%) ఏర్పాటుకు మార్గం సుగమమైంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన మంగళవారం సమావేశమైన కేంద్ర కేబినెట్.. 8వ వేతన సంఘం ఏర్పాటుకు సంబంధించిన విధివిధానాలకు (%ఙవతీఎం శీట =వటవతీవఅఛవ%) ఆమోదముద్ర వేసింది. దీంతో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు, పెన్షనర్ల చెల్లింపుల పెంపుపై ఈ కమిషన్ త్వరలో తన పనిని ప్రారంభించనుంది.ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా సుమారు 50 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 65 లక్షల మందికి పైగా పెన్షనర్లకు లబ్ధి చేకూరనుంది. వేతన సంఘం ఒక తాత్కాలిక వ్యవస్థలా పనిచేస్తుంది. ఇందులో ఒక ఛైర్‌పర్సన్, ఒక పార్ట్‌టైమ్ సభ్యుడు, ఒక మెంబర్-సెక్రటరీ ఉంటారు. ఈ కమిషన్ తన నియామకం జరిగిన తేదీ నుంచి 18 నెలల్లోగా ప్రభుత్వానికి తన సిఫార్సులను సమర్పించాల్సి ఉంటుంది. అవసరమైతే, తుది సిఫార్సులకు ముందే మధ్యంతర నివేదికలు కూడా ఇచ్చే వెసులుబాటును కల్పించారు.సిఫార్సులు చేసేటప్పుడు కమిషన్ పలు కీలక అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని కేబినెట్ నిర్దేశించింది. దేశ ఆర్థిక పరిస్థితి, ఆర్థిక క్రమశిక్షణ ఆవశ్యకత, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు నిధుల లభ్యత వంటి అంశాలను పరిశీలించనుంది. అలాగే, ఈ సిఫార్సుల ప్రభావం రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక వ్యవస్థపై ఎలా ఉంటుందో కూడా అంచనా వేయనుంది. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు (%ూూఖ%), ప్రైవేట్ రంగంలోని ఉద్యోగుల జీతభత్యాలు, పని పరిస్థితులను కూడా దృష్టిలో ఉంచుకుని నివేదిక రూపొందించాల్సి ఉంటుంది.సాధారణంగా ప్రతి పదేళ్లకు ఒకసారి కేంద్ర ప్రభుత్వం వేతన సంఘాన్ని ఏర్పాటు చేస్తుంది. ఉద్యోగుల జీతభత్యాలు, పదవీ విరమణ ప్రయోజనాలు, ఇతర సేవా నిబంధనలను సమీక్షించి, వాటిలో మార్పులను సూచించడం ఈ కమిషన్ ప్రధాన విధి. ఈ క్రమంలో, 8వ వేతన సంఘం సిఫార్సులు 2026 జనవరి 1 నుంచి అమల్లోకి వస్తాయని అంచనా వేస్తున్నారు. 7వ వేతన సంఘాన్ని 2014 ఫిబ్రవరిలో ఏర్పాటు చేయగా, దాని సిఫార్సులను ప్రభుత్వం 2016 జనవరి నుంచి అమలు చేసిన విషయం తెలిసిందే. 8వ వేతన సంఘం ఏర్పాటుపై ప్రభుత్వం 2025 జనవరిలో ప్రకటన చేసింది. తాజాగా కేబినెట్ ఆమోదంతో ఈ ప్రక్రియ అధికారికంగా ముందుకు సాగనుంది.

# సినీ కార్మికులకు ప్రభుత్వం అండ

**(మొదటి పేజీ తరువాయి)**కార్పొరేట్ స్థాయి పాఠశాల నిర్మిస్తాం. ఉదయం టిఫిన్, మధ్యాహ్నం లంచ్ కూడా అందిస్తాం. రాజీవ్ ఆరోగ్యశ్రీతో పాటు ఉచిత వైద్యం కూడా అందిస్తాం అని చెప్పారు. తన మాటకు కట్టుబడి కృష్ణానగర్‌కు వచ్చానని గుర్తుచేసిన రేవంత్.. కార్మికుల కోసం ప్రభుత్వం చేయాల్సిన పనులు చేస్తాం. వెల్ఫేర్ ఫండ్‌కు 10 కోట్లు ఇస్తున్నాం. కష్టాల్లో ఉన్న కార్మికుల కోసం ఆ నిధులు వినియోగించండని అన్నారు. అంతేకాకుండా, సినిమా టికెట్ రేట్లు పెంచాలంటే కార్మికులకు 20 శాతం వాటా తప్పనిసరి ఇవ్వాల్సిందేనని అన్నారు.. ఆ వాటా వెల్ఫేర్ ఫండ్‌కు బదిలీ అవ్వాలి. లేదంటే టికెట్ ధరల పెంపుకు జీఓ ఇవ్వం అని స్పష్టం చేశారు. నిర్మాతలు, కార్మికులు కుటుంబ సభ్యుల్లా ఉండాలని సూచించారు. ఫైటర్స్, టెక్నీషియన్ల నైపుణ్యం పెంచేందుకు ఫ్యూచర్ సిటీలో భూమి కేటాయిస్తామని తెలిపారు. మీకు అవసరం ఉన్నప్పుడు మీకు అందుబాటులో ఉంటా. ప్రభుత్వం ఎల్లప్పుడూ మీ వెన్నంటి ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.సినీ కార్మికుల శ్రమ నాకు బాగా తెలుసు. మీ కష్టాలు తెలుసుకోలేనంతగా నా కళ్లు మూసుకోలేదని పేర్కొన్నారు. సినీ పరిశ్రమకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని సీఎం హామీ ఇచ్చారు. ఒకప్పుడు సినీ పరిశ్రమ అంటే మద్రాసే అనుకునే వారు. కానీ, నేడు తెలుగు సినిమా ఆస్కార్ అవార్డుల వరకు వెళ్లగలిగింది. ఈ గౌరవం తెర వెనుక కష్టపడే కార్మికుల శ్రమ ఫలితమే అని రేవంత్ అభినందించారు. నిలిచిపోయిన నంది అవార్డులను ప్రజాయుద్ధ నౌక గద్దర్ పేరుతో అవార్డులను ఇస్తున్నామని సీఎం తెలిపారు. హాలీవుడ్ కూడా తెలంగాణకు వచ్చి షూటింగ్ చేసుకునేలా మారాలి. చిన్న సినిమాలను తక్కువ చేసి చూసే ప్రసక్తే లేదు. ఐటీ రంగానికి ఎంత ప్రాధాన్యత ఇస్తామో, సినిమా పరిశ్రమకూ అంతే ప్రాధాన్యత ఇస్తాం అని ఆయన అన్నారు. ఐటీ, ఫార్మా పరిశ్రమలు ఎలాగో.. ఫిల్మ్ ఇండస్ట్రీ కూడా అంతే. మీరు అండగా ఉంటే హాలీవుడ్‌ను హైదరాబాద్‌కు తీసుకువస్తా. హాలీవుడ్ సినిమాలు రామోజీ ఫిల్మ్‌సిటీ, హైదరాబాద్‌లో షూటింగ్‌లు జరిగేలా బాధ్యత తీసుకుంటాం. ప్రభుత్వం చేయగలిగిన పనులు చేస్తాం. సినిమా టికెట్ల పెంపు ద్వారా వచ్చిన ఆదాయంలో 20శాతం కార్మికులకు ఇవ్వాలి. కార్మికులకు లాభాల్లో 20శాతం ఇస్తేనే టికెట్ల ధరలు పెంచుకునేందుకు జీవో ఇస్తాం. త్వరలోనే సినీ కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇస్తాం అని సీఎం తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు సినీ పరిశ్రమ అభివృద్ధి కోసం కృషి చేసినట్లు చెప్పిన సీఎం రేవంత్. 1964లో నంది అవార్డులను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందని చెప్పారు. హైదరాబాద్ కు సినీ పరిశ్రమ రావడంలో మర్రిచెన్నారెడ్డి పాత్ర కీలక పాత్ర పోషించారని చెప్పారు. ఎంతో మందిని సంప్రదించి పరిశ్రమను తెచ్చారని గుర్తుచేశారు. డాక్టర్ ప్రభాకర్ రెడ్డి సినీ కార్మికులను ఆదుకున్నారని.. కార్మికుల కోసం పది ఎకరాలు ఇచ్చారని తెలిపారు. పరిశ్రమను ప్రోత్సహించేందుకు కార్యక్రమాలు చేస్తున్నట్లు చెప్పారు సీఎం. సినీ కార్మికులకు ఉచిత వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నిర్మాత, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు , పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# లీడర్ నుంచి కేడర్ వరకు అంతా అక్కడే

## కూటమి నేతలకు చంద్రబాబు ఆదేశం -మొంథా తుఫాన్ నేపథ్యంలో సమీక్ష

**అమరావతి,,అక్టోబర్28 (రిపబ్లిక్ న్యూస్):** మొంథా తుపాను నేపథ్యంలో సీఎం చంద్రబాబు కూటమి ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. తుపాను దృష్ట్యా ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. లీడర్ నుంచి కేడర్ వరకు ప్రజలకు అండగా ఉండాలని సూచించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్యకర్తలంతా అందుబాటులో ఉండాలన్నారు. కూటమి కార్యకర్తలు సహాయ కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. అవసరమైతే కేంద్ర సాయం కూడా కోరతామన్నారు. ప్రజల ప్రాణాలు కాపాడి నష్టాన్ని తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. రాత్రికి మచిలీపట్నం-కళింగపట్నం మధ్య తుపాను తీరం దాటే అవకాశం ఉంది. రియల్ టైమ్‌లోనే మొబైల్ ఫోన్లకు సందేశాలు పంపిస్తున్నాం. పంట నష్ట నివారణ చర్యలను అధికారులకు తెలియజేశాం. ఆకస్మిక వరదల దృష్ట్యా ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిని మోహరించాం అని సీఎం తెలిపారు. మొంథా తుపాన్ రాష్ట్రాన్ని గడగడలాడిస్తోంది. ఈ క్రమంలో ఎన్డీయే కూటమి ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, నేతలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. తుపాన్ కారణంగా రెండ్రోజులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని నేతలకు సీఎం పిలుపునిచ్చారు. లీడర్ నుంచి కేడర్ వరకు ప్రజలకు అండగా ఉండాలని సూచించారు. తుపాను ప్రభావిత ప్రాంతాలకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నాయకులు, కార్యకర్తలంతా ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.




మొంథా తుపాన్ రాష్ట్రంపై ప్రభావం చూపే అవకాశం ఉందని.. ప్రస్తుతం ఉన్న సమాచారం ప్రకారం కాకినాడకు 270 కి.మీ దూరం నుంచి 15 కి.మీ వేగంతో రాష్ట్రం వైపు వస్తోందని తెలియజేశారు. ఈ రోజు రాత్రికి సివియర్ సైక్లోన్‌గా మారి మచిలీపట్నం – కళింగపట్నం మధ్య తీరం దాటుతుందని తెలిపారు. తుపాన్ ప్రభావంతో కృష్ణా, పశ్చిమ గోదావరి, కోనసీమ, ఏలూరు జిల్లాల్లో అధిక వర్షాలు కురిసే అవకాశం ఉందని.. ఎన్డీయే శ్రేణులు నేడు, రేపు ప్రజలను అప్రమత్తం చేయాలని సూచనలు చేశారు. పరిస్థితి తీవ్రతను బట్టి రియల్ టైంలోనే మొబైల్ ఫోన్లకు సందేశాలు పంపిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. పంటలను మునకనుంచి కాపాడేందుకు ఏం చర్యలు తీసుకోవాలో అధికారులకు తెలియజేశామని.. ప్రాణ నష్టాన్ని పూర్తిగా తగ్గించడంతో పాటు ఆస్తి నష్ట నివారణకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ప్రజలను చైతన్యపరుస్తూ ఎన్డీయే కార్యకర్తలు స్వచ్ఛంధ సేవకులుగా ముందుకు వచ్చి సహాయ కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అవసరమైతే కేంద్ర సాయం కూడా కోరతామన్నారు. ప్రజల ప్రాణాలు కాపాడి నష్టాన్ని తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు. సంక్షోభ సమయాల్లో ప్రజల చెంతనే ఉండాలన్నారు. తుపాను సహాయక చర్యల్లో ప్రభుత్వ యంత్రాంగానికి ఎన్డీఏ పార్టీల యంత్రాంగం సహకరించాలని కోరారు. వృద్ధులు, చిన్న పిల్లలు, గర్భిణిలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. తిత్లీ, హుద్‌హుద్ తుఫాన్ వచ్చినప్పుడు కూడా సమర్థవంతంగా ఎదుర్కొన్నామని గుర్తుచేశారు. విపత్తులు వచ్చినప్పుడు సమర్థవంతంగా వ్యవహరిస్తారనే నమ్మకం ప్రభుత్వంపై ఉందని ముఖ్యమంత్రి వెల్లడించారు. మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామ న్నారు. చెట్లు, స్తంభాలు వంటివి కూలినా యుద్ధ ప్రాతిపదిన తొలగించే ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఫ్లాష్ ఫ్లడ్ వచ్చే అవకాశం ఉందన్న సమాచారంతో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిని క్షేత్రస్థాయిలో మోహరించామన్నారు. సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారులను వెనక్కి రప్పించామని.. వారితోనూ ఎన్డీయే శ్రేణులు సమన్వయంతో ఉండాలని సూచించారు. ప్రతి గంటకు బులిటెన్ కూడా విడుదల చేస్తామని తెలిపారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలతో సహా కేడర్ నుంచి లీడర్ వరకు ప్రజలకు అండగా నిలబడాలని సూచించారు. కూటమిని ఆదరించిన ప్రజలకు తోడుగా ఉండాలని వెల్లడించారు. దాదాపు 39 నియోజకవర్గాలకు వర్ష ప్రభావం ఎక్కువగా చూపిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# మావోయిస్టు అగ్రనేత బండి సరెండర్

## తెలంగాణ డీజీపీ సమక్షంలో లొంగిపోయిన బండి ప్రకాశ్

**,అక్టోబర్28 (రిపబ్లిక్ న్యూస్)**

మావోయిస్టు పార్టీకి తెలంగాణలో మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. దశాబ్దాలుగా పార్టీలో కీలక పాత్ర పోషిస్తున్న సీనియర్ నేత బండి ప్రకాశ్ అలియాస్ ప్రభాత్ పోలీసుల ఎదుట లొంగిపోయారు. తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో జనజీవన స్రవంతిలో కలిశారు.దాదాపు 45 సంవత్సరాలుగా సీపీఐ (మావోయిస్టు) పార్టీలో బండి ప్రకాశ్ క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. రాష్ట్ర కమిటీ సభ్యుడిగా, నేషనల్ పార్క్ ఏరియాకు కీలక ఆర్గనైజర్‌గా ఆయన పలు ముఖ్య బాధ్యతలు నిర్వర్తించారు. మంచిర్యాల జిల్లా మందమర్రి ఆయన స్వస్థలం.1982-84 మధ్యకాలంలో జరిగిన 'గో టు ద విలేజెస్' ఉద్యమంలో రాడికల్ స్టూడెంట్స్ యూనియన్ (ఆర్ఎస్‌యూ) తరఫున ఆయన పనిచేశారు. ఆ తర్వాత మావోయిస్టు పార్టీ అనుబంధ సంస్థ అయిన సింగరేణి కార్మిక సంఘానికి అధ్యక్షుడిగా కూడా వ్యవహరించారు.ఇటీవల కాలంలో పలువురు కీలక మావోయిస్టు నేతలు లొంగిపోతున్న నేపథ్యంలో, దాదాపు నాలుగున్నర దశాబ్దాల అనుభవం ఉన్న బండి ప్రకాశ్ వంటి సీనియర్ నేత లొంగిపోవడం పార్టీకి కోలుకోలేని దెబ్బ అని పోలీసు వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఈ పరిణామం మావోయిస్టు ఉద్యమంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని భావిస్తున్నారు.

# ట్రంప్‌కు నోబెల్ శాంతి బహుమతి..

**(మొదటి పేజీ తరువాయి).**

సోమవారం జపాన్ పర్యటనకు వచ్చిన డొనాల్డ్ ట్రంప్, ఆ దేశ నూతన ప్రధాని సనే టకైచీతో సమావేశమయ్యారు. టోక్యోలోని అకసకా ప్యాలెస్‌లో జరిగిన ఈ భేటీ సందర్భంగా, నోబెల్ శాంతి బహుమతికి ట్రంప్ నామినేషన్‌కు తాము మద్దతిస్తామని టకైచీ స్పష్టం చేసినట్లు వైట్‌హౌస్ పేర్కొంది. అయితే, దీనిపై జపాన్ ప్రభుత్వం నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

ఈ సమావేశంలో అంతర్జాతీయ శాంతి స్థాపన కోసం ట్రంప్ చేస్తున్న కృషిని టకైచీ కొనియాడారు. ముఖ్యంగా థాయ్‌లాండ్-కంబోడియా మధ్య శాంతి ఒప్పందం, గాజాలో కాల్పుల విరమణ ఒప్పందం కుదర్చడంలో ట్రంప్ కీలక పాత్ర పోషించారని ఆమె ప్రశంసించారు. "అధ్యక్షా, మీరు థాయ్‌లాండ్, కంబోడియా మధ్య కాల్పుల విరమణ ఒప్పందాన్ని సాధించడంలో విజయం సాధించారు. అలాగే, మధ్యప్రాచ్యంలో మీరు ఇటీవల కుదిర్చిన ఒప్పందం అపూర్వమైనది, చారిత్రాత్మకమైనది" అని టకైచీ అన్నారు. ఆసియాలో అమెరికాకు జపాన్ అత్యంత విశ్వసనీయ మిత్రదేశంగా ఉంది. ఈ పర్యటనలో భాగంగా ఇరు దేశాల మధ్య కీలక ఖనిజాలు, రేర్ ఎర్త్ మూలకాలపై ఒక ముఖ్యమైన ఒప్పందం కూడా జరిగింది.అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ట్రంప్ తనను తాను 'శాంతి అధ్యక్షుడు'గా అభివర్ణించుకుంటున్నారు. గాజా యుద్ధం, భారత్-పాకిస్థాన్ ఉద్రిక్తతలు, థాయ్‌లాండ్-కంబోడియా వివాదం సహా మొత్తం ఎనిమిది యుద్ధాలకు ముగింపు పలికినట్లు ఆయన పలు సందర్భాల్లో పేర్కొన్నారు. ఈ ఏడాది నోబెల్ శాంతి బహుమతి ఆయనకు దక్కనప్పటికీ, ఇజ్రాయెల్, పాకిస్థాన్, కంబోడియా, థాయ్‌లాండ్ వంటి అనేక దేశాలు ఇప్పటికే ఆయన అభ్యర్థిత్వానికి బహిరంగంగా మద్దతు తెలిపి, అధికారికంగా నామినేట్ చేశాయి.ఆసియా పర్యటనలో భాగంగా ట్రంప్ మొదట మలేషియాలో పర్యటించి ఆసియాన్ సదస్సులో పాల్గొన్నారు. అనంతరం జపాన్‌కు చేరుకున్నారు. బుధవారం ఇక్కడి నుంచి దక్షిణ కొరియాకు బయలుదేరనున్నారు. అక్కడ ఆసియా-పసిఫిక్ ఆర్థిక సహకార (ఎపెక్) సదస్సులో పాల్గొంటారు. వాణిజ్య ఉద్రిక్తతల నేపథ్యంలో చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో కూడా ట్రంప్ ద్వైపాక్షిక సమావేశం నిర్వహించనున్నారు.

# తుమ్మిడిహట్టి నుంచి సుందిళ్ల వరకు నీటి తరలింపు

## 80టీఎంసీల నీటిని తరలించేందుకు ప్రణాళికలు

## చేపట్టాల్సిన ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష

**హైదరాబాద్,,అక్టోబర్28 (రిపబ్లిక్ న్యూస్)** తుమ్మిడిహట్టి నుంచి సుందిళ్ల వరకు 80టీఎంసీల నీటిని తరలించే దుకు.. ప్రణాళికలు సిద్ధం చేయాలని సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సాగు, తాగు నీరు అందించాలని మార్గనిర్దేశం చేశారు. తుమ్మిడిహట్టి దగ్గర పాత పనులను ఉపయోగించుకుంటూ.. అంచనాలను తయారు చేయాలని సీఎం సూచించారు. సుందిళ్లకి రిపేర్ చేసి వినియోగంలోకి తీసుకొచ్చి శ్రీపాద ఎల్లంపల్లికి నీటిని తీసుకువచ్చేందుకు అవసరమైన ప్రణాళికలు, అంచనాలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. తుమ్మిడిహట్టి దగ్గర చేపట్టాల్సిన ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో అధికారులకి సీఎం పలు కీలక సూచనలు చేశారు. అలాగే, కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌కి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల లేఖ రాశారు. ఈ లేఖపై మంగళవారం జరిగిన సమీక్షలో ఉన్నతాధికారులతో రేవంత్‌రెడ్డి చర్చించారు. సీఆర్ పాటిల్‌కి తాను రాసిన లేఖలో ప్రస్తావించిన అంశాలను అధికారులకు వివరించారు. తుమ్మిడిహట్టిపై ఏ విధంగా ముందుకెళ్లాలనే అంశంపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ లేఖలో పేర్కొన్న ప్రాజెక్టులకు సంబంధించి ప్రాజెక్టుల వారీగా అధ్యయనం చేసి పూర్తిస్థాయి నివేదికలను తయారు చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని డ్యామ్‌లపై స్టేటస్ రిపోర్ట్ తయారు చేయాలని సూచించారు. సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ బ్యారేజీల పరిస్థితిపైనా సీఎం చర్చించారు. బ్యారేజీల రిపేర్లకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఇందుకు సంబంధిత ఏజెన్సీలే బాధ్యత వహించేలా చూడాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. ఆయా ప్రాజెక్టుల వారీగా పూర్తిస్థాయి నివేదికల ఆధారంగా తదుపరి తీసుకోవాల్సిన చర్యలపై నవంబర్ రెండో వారంలో మరోసారి సమీక్షా సమావేశం నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు.

# శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలకు పవన్ కళ్యాణ్ కి ఆహ్వానం

**(మొదటి పేజీ తరువాయి).**

శత జయంతి ఉత్సవాల వివరాలు తెలియజేశారు. నవంబర్ 19వ తేదీన గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీతో శత జయంతి ఉత్సవాలకు హాజరుకానున్న నేపథ్యంలో, ప్రధానమంత్రి గారితో కలసి వేడుకలకు హాజరవుతానని సత్యసాయి ట్రస్ట్ బోర్డు సభ్యులకు శ్రీ పవన్ కళ్యాణ్ తెలిపారు. భగవాన్ శ్రీ సత్యసాయి శత జయంతి ఉత్సవాల సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించినట్టు చెప్పారు. శ్రీ సత్యసాయి మందిరానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్ల నిర్మాణానికి పంచాయతీరాజ్ శాఖ నుంచి రూ.30 కోట్లు అదనంగా కేటాయించినట్టు చెప్పారు. శత జయంతి ఉత్సవాలలోపు మందిరానికి అనుసంధాన రహదారులను అభివృద్ధి చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. రోడ్ల నిర్మాణానికి రూ. 30 కోట్ల ప్రత్యేక నిధిని కేటాయించినందుకు ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి సత్యసాయి ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ శ్రీ రత్నాకర్ ధన్యవాదాలు తెలిపారు.

# కాకినాడ వద్ద తీరం దాటిన మొంథా తుఫాన్

**(మొదటి పేజీ తరువాయి).**

పూర్తిగా తీరం దాటడానికి 3-4 గంటల సమయం పడుతోందన్నారు. దీని ప్రభావంతో కోస్తా వెంబడి గంటకు 90-100 కిమీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వివరించారు. ప్రజలు సురక్షితంగా ఇంట్లోనే ఉండాలన్నారు. కృష్ణా జిల్లాలోని గుడివాడలో తుఫాను ప్రభావంతో భారీ గాలులతో పలుచోట్ల ప్రధాన రహదారుల్లో చెట్లు నేలకూలాయి. ఫ్లై ఓవర్ బ్రిడ్జి, ప్రభుత్వ ఏరియా హాస్పిటల్, గుడివాడ ముదినేపల్లి ప్రధాన రహదారిలో వృక్షాలు నేల కూలాయి. గుడివాడ - విజయవాడ ప్రధాన రహదారిలో వృక్షాలు నేలకొరిగాయి. దీంతో రోడ్డుకి ఇరువైపులా ట్రాఫిక్ నిలిచిపోయింది. హుటాహుటిన విపత్తు స్పందన / అగ్నిమాపక శాఖ బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. చిమ్మ చీకటిలో ఆధునిక యంత్ర సామాగ్రితో రోడ్లపై కూలిన చెట్లను బృందాలు తొలగిస్తున్నాయి. ముదినేపల్లి ప్రధాన రహదారిలో కూలిన వృక్షాలను గుడివాడ రూరల్ పోలీసులు తొలగించారు. ప్రకాశం జిల్లాలో తుపాను ప్రభావంతో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు పడుతున్నాయి. ఈదురు గాలులతో ఒంగోలుతో పాటు తీర ప్రాంత గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. నాగులుప్పలపాడు మండలం చదలవాడ వద్ద రామన్న చెరువుకి గండి పడింది. ఒంగోలు - చీరాల రహదారిపైకి భారీగా వరద నీరు వచ్చి చేరింది. ట్రాఫిక్ జామ్ కావడంతో పోలీసులు క్లియర్ చేస్తున్నారు. వర్షాల ధాటికి సంతనూతలపాడు చెరువు నిండి అలుగు పారుతుంది. ఒంగోలు - చీమకుర్తి రహదారిపై వరద నీరు భారీగా ప్రవహిస్తోంది. ముందస్తు చర్యల్లో భాగంగా పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేశారు. చెట్లు పడి, విద్యుత్ తీగలు తెగి, స్తంభాలు కూలిన ప్రదేశాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేశారు. పరిస్థితిని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. నిపిపివేసిన ప్రాంతాల్లో త్వరితగతిన విద్యుత్ పునరుద్ధరించేలా మంత్రి ఆదేశాలు జారీ చేశారు. సమస్య తలెత్తిన ప్రాంతాల్లో సిబ్బంది వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రజా రిపబ్లిక్
బుధవారం 29 అక్టోబర్ 2025

# ఐఎంఏ నంద్యాల నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

- **అధ్యక్షులుగా డాక్టర్ కె. శ్రీనివాసరావు.**
- **కార్యదర్శిగా డాక్టర్ మహమ్మద్ రఫీ.**
- **45 మందితో కార్యవర్గం ఏర్పాటు**
- **రెండు సంవత్సరాల పదవీకాలం**
- **నవంబర్ 11న ప్రమాణ స్వీకారం**



ఐఎంఏ నంద్యాల నూతన అధ్యక్షులు డాక్టర్ కె. శ్రీనివాసరావు.



ఐఎంఏ నంద్యాల నూతన కార్యదర్శి డాక్టర్ మహమ్మద్ రఫీ.

**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 28,(రిపబ్లిక్ న్యూస్):**
భారత జాతీయ వైద్య సంఘం అనుబంధంగా నంద్యాల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ శాఖ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.
500 మంది వైద్యులు సభ్యులు గా ఉన్న నంద్యాల ఐఎమ్ఎ కు రెండు సంవత్సరాల పదవీకాలం కోసం 45 మందితో కూడిన పూర్తిస్థాయి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఐఎంఏ రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షులు డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి ఎన్నికల అధికారిగా ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు. ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ జి.రవికృష్ణ, రాష్ట్ర ఐఎంఏ సంయుక్త కార్యదర్శి డాక్టర్ పనీల్ కుమార్, రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి, నంద్యాల ఐఎంఏ ప్రస్తుత అధ్యక్షులు డాక్టర్ మధుసూదన్ రావు నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు 2025-26 వ సంవత్సరానికి అధ్యక్షులుగా కర్నూలు వైద్య విధాన పరిషత్ అధికారిగా పనిచేస్తున్న డాక్టర్ కె. శ్రీనివాసరావు, 26 - 27 వ సంవత్సరానికి డాక్టర్ పనిల్ కుమార్ అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు. మిగిలిన కార్యవర్గం రెండు సంవత్సరాల పాటు కొనసాగుతుంది. కార్యదర్శిగా డాక్టర్ మహమ్మద్ రఫీ, ఉపాధ్యక్షులుగా డాక్టర్ నాగమణి, డాక్టర్ భార్గవర్ధన్ రెడ్డి, డాక్టర్ పెసల అశోక్ ,డాక్టర్ హరిత కోశాధికారిగా, డాక్టర్ షబ్నం, డాక్టర్ ఫ్రాంక్ మోహన్ సంయుక్త కార్యదర్శులుగా, డాక్టర్ కిషోర్, డాక్టర్ ఫణీంద్ర రెడ్డి నిర్వాహక కార్యదర్శులుగా, సహ కోశాధికారిగా డాక్టర్ లలిత లను ఎన్నుకున్నారు.అదేవిధంగా వివిధ విభాగాలకు సమన్వయకర్తలుగా మహిళా విభాగానికి డాక్టర్ కల్పన, మిషన్ పింక్ హెల్త్ విభాగానికి డాక్టర్ అరిఫా బాను, అకాడమిక్ విభాగానికి డాక్టర్ సుసుమ, వైద్య సంక్షేమ విభాగానికి డాక్టర్ రవికాంత్ రెడ్డి, ప్రొఫెషనల్ ఇన్సూరెన్స్ విభాగానికి డాక్టర్ గెలివి సిద్ధార్థ లు బాధ్యతలు నిర్వహిస్తారు. కార్యవర్గ సభ్యులుగా డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ విజయబాబు, డాక్టర్ రాధికా జ్యోతి, డాక్టర్ సునీల్ కుమార్ రెడ్డి ,డాక్టర్ శ్రీనివాస్,డాక్టర్ క్రాంతి చైతన్య, డాక్టర్ దిలీప్ కుమార్ రెడ్డి ,డాక్టర్ బండి భరత్ కుమార్ రెడ్డి ,డాక్టర్ వి.వి.ఎం. మురళి ,డాక్టర్ మహమూద్,డాక్టర్ మణిదీప్, డాక్టర్ సంపత్ రెడ్డి ,డాక్టర్ అనిత, డాక్టర్ రవితేజ, డాక్టర్ విష్ణుప్రియ లను ఎన్నుకున్నారు. ఐఎంఏ రాష్ట్ర శాఖ లో నాయకులుగా ఉన్న మాజీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ,మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్,రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి డాక్టర్ లక్ష్మీ సౌజన్య,రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన రెడ్డి,డాక్టర్ వసుధ,రాష్ట్ర ప్రొఫెషనల్ ఇన్సూరెన్స్ స్కీమ్ వైస్ చైర్మన్ డాక్టర్ అనిల్ కుమార్,నంద్యాల ఐఎంఏ తక్షణ మాజీ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు, ఐఎంఏ నంద్యాల కు గతంలో అధ్యక్షులుగా పని చేసిన డాక్టర్ సహదేవుడు,డాక్టర్ ఆదినారాయణ,డాక్టర్ వేణుగోపాల్ గుప్తా,డాక్టర్ వినోద్ కుమార్,డాక్టర్ జఫరుల్లా ప్రత్యేక ఆహ్వానితులుగా కార్యవర్గ సమావేశాల్లో పాల్గొంటారు. ఐ ఎమ్ ఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ నూతన కార్యవర్గానికి అభినందనలు తెలుపుతూ ఐఎంఏ ద్వారా గ్రామీణ, గిరిజన ప్రాంతాలలో, పట్టణ వాడ లలో వైద్య శిబిరాలను నిర్వహించాలని, వైద్యుల పరిజ్ఞానాన్ని నిత్య నూతనంగా అభివృద్ధి చేసుకోవడానికి నిరంతర వైద్య విద్య సదస్సులు నిర్వహించాలని కోరారు. నూతన అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ 50 సంవత్సరాల చరిత్ర గల నంద్యాల ఐఎంఏ కీర్తి ప్రతిష్టలు నిలబెట్టే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.కార్యదర్శిగా ఎన్నుకోబడ్డ డాక్టర్ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ వైద్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. డాక్టర్ మధుసూదన్ రెడ్డి, డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ నవంబర్ 11వ తేదీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం నిర్వహిస్తామని తెలిపారు.

# అవసరమైతే తప్ప ప్రజలు బయటికి రావద్దు..
# ప్రయాణాలు చేయరాదు..

**'మొంథా' తుఫాన్ ప్రభావం వలన నంద్యాల జిల్లా ప్రజలకు ఎస్పీ అత్యవసర విజ్ఞప్తి**

**భారీ వాహనాలను రాత్రి 7 గంటల నుండి సురక్షితమైన ప్రాంతాలలో నిలుపుకోవాలి**

**వదంతులు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది**

**జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్**



**జిల్లా ప్రజలకు, పోలీసు అదికారులకు ఎస్పీ ముఖ్యమైన సూచనలు**

**నంద్యాల క్రైం, అక్టోబర్ 28, (రిపబ్లిక్ న్యూస్):**
వాతావరణ శాఖ సమాచారం ప్రకారం ఇప్పటికే నంద్యాల జిల్లాకు"మొంథా" తుఫాన్ ప్రభావం వలన ఆరెంజ్ అలర్ట్ ఇచ్చిన నేపథ్యంలో జిల్లాలో భారీగా వర్షాలు కురుస్తున్న సందర్భంగా పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ప్రజలను ప్రమాదాల బారిన పడకుండా అప్రమత్తం చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ అత్యవసరంగా ఈ మార్గదర్శకాలను జారీ చేశారు.
జాతీయ రహదారులలో ప్రయాణించే భారీ వాహనాలను రాత్రి 7 గంటల నుంచి సురక్షితమైన ప్రాంతాలలో నిలుపుకోవాలి. రాత్రి ప్రయాణాలు చేయరాదు. విపరీతంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అత్యవసర పరిస్థితుల్లో తప్ప వర్షంలో బయటకు వెళ్లొద్దని అనవసర ప్రయాణాలు చేయవద్దు. భారీ వర్షం లేదా ఈదురుగాలుల సమయంలో ప్రజలు స్తంభాలు లేదా చెట్ల కింద నిలబడవద్దు. ముఖ్యంగా మట్టి మిద్దెలలో ఉన్న వారు శిథిలావస్థకు చేరుకున్న ఇళ్లలో ఉన్నవారు అప్రమత్తంగా ఉండాలి. వర్షం పడే సమయంలో సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలి. నిరంతరం ప్రజలు అప్రమత్తంగా ఉంటూ ఏదైనా కాలువలు, వాగులు, వంకలు, నదులు ప్రమాదకర స్థాయిలో ఉంటే లేదా వరదలు వచ్చే అవకాశం ఉంటే, వెంటనే సంబంధిత స్థానిక పరిపాలనాధికారులకు అధికారులు, పోలీసు, రెవెన్యూ అధికారులు సమాచారం తెలియజేయాలని కోరారు. తుఫాన్ ప్రభావం విద్యుత్ అంతరాయం, ఇళ్లల్లోకి నీరు చేరడం, చెట్లు లేదా విద్యుత్ స్తంభాలు వైర్లు తెగిపోవడం, ఎవరైనా ప్రమాదంలో ఉన్న పోలీస్ టోల్ ఫ్రీ నెంబర్ 112 కు కాల్ చేసి తక్షణ సహాయం పొందవచ్చు. నంద్యాల జిల్లా ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండి పై సూచనలు పాటించి సహకరించాలని పోలీస్ అధికారులు విజ్ఞప్తి చేశారు.

# పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో
# ఉచిత మెగా వైద్య, రక్తదాన శిబిరాలు

**పోలీసు సిబ్బంది సంక్షేమమే ముఖ్యం - జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్**








**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 28)**
కర్నూలు జిల్లా పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లో పోలీసు అమరవీరుల వారోత్సవాల భాగంగా ఈరోజు ఉచిత మెగా వైద్య శిబిరం, రక్తదాన శిబిరాన్ని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ప్రారంభించారు.ఈ కార్యక్రమాలను కర్నూలు జెమ్ కేర్ కామినేని హాస్పిటల్స్ ఆధ్వర్యంలో, అలాగే కర్నూలు గవర్నమెంట్ హాస్పిటల్ సహకారంతో నిర్వహించారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు సిబ్బంది ఆరోగ్యమే వారి సేవా సామర్థ్యానికి మూలం. ప్రతి ఒక్కరు ఆరోగ్య పరీక్షలు క్రమం తప్పకుండా చేయించుకోవాలి. ఆరోగ్యంగా ఉంటే విధులు సమర్థవంతంగా నిర్వర్తించవచ్చు" అని అన్నారు.అమరవీరుల త్యాగాలను ప్రజలకు, సమాజానికి తెలియజేయడం మనందరి బాధ్యత" అని స్పష్టం చేశారు.ఈ శిబిరంలో 182 మంది పోలీసు సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొని ఉచిత వైద్య పరీక్షలు చేయించుకున్నారు. డాక్టర్లు వారికి అవసరమైన సూచనలు, సలహాలు అందించారు.బీపీ, షుగర్, ఈసీజీ, 2%ఐ% ఎకో, కార్డియాలజీ, గైనకాలజీ, లిపిడ్ ప్రొఫైల్, బోన్ మినరల్ డెన్సిటీ వంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించారు.జెమ్ కేర్ కామినేని హాస్పిటల్స్ సీఈఓ డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ దేశ సరిహద్దుల్లో పోలీసులు చేస్తున్న త్యాగాల వలన మనం సురక్షితంగా జీవిస్తున్నాం. చిన్న చిన్న ఆరోగ్య సమస్యలను ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స చేయించుకోవాలి" అన్నారు.అనంతరం ఎస్పీ చేతుల మీదుగా రూ.1499 విలువ గల గ్యాస్ట్రో ఎంటరాలజీ స్పెషల్ ప్యాకేజీ పోస్టర్‌ను ఆవిష్కరించారు.హాస్పిటల్ వైద్యుల బృందాన్ని ఎస్పీ శాలువాలతో సత్కరించారు.మెగా రక్తదాన శిబిరంలో పోలీసు సిబ్బంది, యువకులు కలిసి 110 మంది రక్తదానం చేశారు. సేకరించిన రక్తాన్ని కర్నూలు గవర్నమెంట్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ కు అందజేశారు.
ఈ కార్యక్రమంలో సదరన్ రీజియన్ హెూంగార్డు కమాండెంట్ యం.మహేష్ కుమార్, అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష్ణమోహన్, డాక్టర్ స్రవంతి (పోలీసు వెల్ఫేర్ హాస్పిటల్), డాక్టర్ రంగస్వామి (గవర్నమెంట్ హాస్పిటల్), జెమ్ కేర్ జీఎం నదీమ్, డాక్టర్లు బాలమురళీ కృష్ణ, శ్రుతి, రవిబాబు, రాఘవేంద్ర, రామ్ మోహన్ రెడ్డి, అలాగే ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మిట్టకందాల గ్రామానికి మినరల్ వాటర్ ప్లాంట్ మంజూరు చేయాలని కోరుతూ ఎంపీ-డాక్టర్ బైరెడ్డి శబరి కి వినతి పత్రం సమర్పించిన సర్పంచ్- చింతల.నారాయణ



**పాములపాడు అక్టోబర్ 28 రిపబ్లిక్ న్యూస్:-**
పాములపాడు మండలంలోని, మిట్టకందాల గ్రామానికి మినరల్ వాటర్ ప్లాంట్ ను మంజూరు చేయాలని కోరుతూ నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి గ్రామ సర్పంచ్ చింతల నారాయణ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చింతల నారాయణ మాట్లాడుతూ మా గ్రామంలో 2014- 2019 సంవత్సరంలో మినరల్ ప్లాంట్ ఏర్పాటు చేశారని, కానీ ఆ ప్లాంట్ కొద్ది కాలంలోనే మరమ్మతులకు గురైందని, నేను మరమ్మతులకు ప్రయత్నించిన ఫలితం లేకపోయిందని, టెక్నీకల్ ప్రాబ్లమ్ ఉందన్నారు. కావున మా ఊరు మీద దయ ఉంచి కొత్త వాటర్ ప్లాంట్ మంజూరు చేయవలసిందిగా కోరుచున్నామన్నారు. ప్లాంట్ కు కావాల్సిన గది, నీరు అందుబాటులో ఉన్నాయని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి గ్రామ సర్పంచ్ చింతల.నారాయణ తెలిపారు. ఈ సమావేశంలో. యువ నాయకుడు టిడిపి యువ నాయకుడు చింతల కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# చోరీ కేసులో నిందితుడు అరెస్ట్

**నాలుగు తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం**



**బండి ఆత్మకూరు,అక్టోబర్ 28, (రిపబ్లిక్ న్యూస్):-**
చోరీ కేసులో నిందితున్ని బండి ఆత్మకూరు పోలీసులు అరెస్టు చేశారు. ఎస్ఐ జగన్మోహన్ తెలిపిన వివరాల ప్రకారం గత జూన్ నెలలో మండలంలోని నారాయణపురం,బి.కోడూరు గ్రామాల్లో రెండు ఇళ్లలో చోరీకి పాల్పడిన నిందితున్ని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుంచి సుమారు నాలుగు తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.మంగళవారం మధ్యాహ్నం బండి ఆత్మకూరు బస్టాండ్ లో అనుమానాస్పదంగా తిరుగుతున్న కర్నూలు జిల్లా, గూడూరుకి చెందిన కుక్కల రామాంజనేయులును అదుపులోకి తీసుకొని విచారించడం జరిగిందన్నారు. విచారణలో భాగంగా పై రెండు గ్రామాల్లో చోరీకి పాల్పడినట్లు నిందితుడు ఒప్పుకున్నారన్నారు. ఈ క్రమములో అతని వద్ద నుంచి సుమారు నాలుగు తులాల బంగారు నగలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై వివరించారు. నిందితుడు ఆయా గ్రామాల్లో వేరు వేరుగా చేసిన దొంగతనాల్లో సుమారు రూ 2.50 వేల విలువగల బంగారు నగలు అపహరించినట్లు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టడం జరిగిందన్నారు. అప్పటినుంచి నిందితుని కోసం గాలింపు చర్యలు చేపట్టామన్నారు. నిందితున్ని రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పరిచినట్లు ఆయన వెల్లడించారు.

# ఏపీఈడబ్ల్యూఐడిసి డైరెక్టర్ జి.నాగముని కి ఘనంగా సన్మానం




**ఓర్వకల్లు ప్రతినిధి, అక్టోబర్ 28, (రిపబ్లిక్ న్యూస్)**
మంగళవారం నాడు, కర్నూలు పట్టణంలో ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్- జి.నాగముని కి కొలిమిగుండ్ల మండలంలోని, తుమ్మలపెంట గ్రామం ఎస్సీ సంఘాల నాయకులు ఏం.బాలన్న ఎం. అశోక్ కుమార్, దామోదర్, మన్మధ లు మరియు ఇతర నాయకులందరూ కలిసి శుభాకాంక్షలు అభినందనలు తెలియజేసి, శాలువాలు కప్పి, పూలమాలలు మెడలో వేసి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. అదేవిధంగా కర్నూలు నగరంలోని, పాత బస్టాండ్ దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఏపీఈడబ్ల్యూఐడిసి డైరెక్టర్-జి.నాగముని, నాయకులతో కలిసి పూలమాలలు వేసి, నివాళులు, జై భీములు తెలపడం జరిగింది.

## రిసెప్షన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా
# హాజరైన పాణ్యం మాజీ ఎమ్మెల్యే



**ఓర్వకల్లు ప్రతినిధి, అక్టోబర్ 28, (రిపబ్లిక్ న్యూస్)**
మంగళవారం,కర్నూలు నగరంలో నందికొట్కూరు రోడ్డు (%S.S% గార్డెన్ ) కన్వెన్షన్ హాల్ నందు పల్లె ఈశ్వర్ రెడ్డి కుమారుడు సాయిచరణ్,అనూష ల రిసెప్షన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసిన వైయస్సార్సీపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి

# రైతులకు న్యాయమైన ధరలు అందేలా చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 28)**
గూడూరు మండలం పెంచికలపాడు గ్రామంలో ఉన్న పత్తి మిల్లును జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి సందర్శించారు. ఈ సందర్భంగా మిల్లులో జరుగుతున్న ఉత్పత్తి కార్యక్రమాలను ఆమె పరిశీలించారు. రైతుల నుండి కొనుగోలు చేస్తున్న పత్తి నాణ్యత, నిల్వ సదుపాయాలు, యంత్రాల పనితీరు, కార్మికుల భద్రతా చర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతుల పత్తికి సరైన ధరలు అందేలా చూడాలని, వారిని ఎవరూ అన్యాయంగా మోసం చేయకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మిల్లు నిర్వాహకులకు సూచించారు. నాణ్యతా ప్రమాణాలు, పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, పత్తి మిల్లు యాజమాన్యం మరియు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# ముగిసిన మండల స్థాయి పాఠశాల క్రీడా పోటీలు



**అనంతపురం క్రీడలు, అక్టోబర్ 28,(రిపబ్లిక్ న్యూస్ ):** చియ్యేడు ఉన్నత పాఠశాలలో అనంతపురం రూరల్ మండలం ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీలు ఆసక్తికరంగా జరిగాయి. మంగళవారం బాలికల విభాగంలో క్రీడా ఎంపిక పోటీలు వివిధ క్రీడాంశాల్లో నిర్వహించారు. ఈ పోటీలు కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్, యోగ, బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్ క్రీడా విభాగాల్లో ఎంపిక పోటీలు నిర్వహించారు. పోటీలలో బాలికల విభాగంలో 140 మంది పాల్గొన్నారు.ఈ పోటీలలో ఎంపికైన వారు అనంతపురం డివిజినల్ స్థాయికి అర్హులు. ముఖ్యంగా అండర్ 17, 14 విభాగాలలో చియ్యేడు ఉన్నత పాఠశాల జట్టు మంచి మంచి ప్రతిభను కనపరిచి విజయం సాధించారు. గత రెండు రోజుల నుంచి జరిగిన పోటీలలో చియ్యేడు ఉన్నత పాఠశాల నుండి 16 మంది బాలురు,14 మంది బాలికలు డివిజనల్ స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల హెచ్.ఎం. విశ్వనాథ్, పిడి. వేణుగోపాల్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిడి లు నరసింహా రెడ్డి, గోవింద్,హుస్సేన్ వలి, నాగమణి, జానకి, సరిత, విజయలక్ష్మి, ఇతర కోచ్ లు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతపురం రూరల్ మండల ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీలు విజయవంతంగా ముగిసాయి.

# ఇంటరాక్షన్ పేరుతో ర్యాగింగ్ చేస్తే కఠిన చర్యలు

### ఎవరినీ ఉపేక్షించేది లేదు - జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్

### వైద్య విద్యార్థులు సమాజ సేవలో ఆదర్శంగా నిలవాలి








**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 28)**
ఇంటరాక్షన్ పేరుతో ర్యాగింగ్ ఘటనలు జరిపిన వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష చూపబోమని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ స్పష్టం చేశారు. వైద్య విద్యార్థులు సమాజానికి సేవ చేయాల్సిన బాధ్యతగలవారని, వారిలో బాధ్యతాభావం ఉండాలని ఆయన సూచించారు.

మంగళవారం కర్నూలు మెడికల్ కాలేజీలో నిర్వహించిన యాంటీ ర్యాగింగ్ అవగాహన కార్యక్రమంలో ఆయన ప్రధాన అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైద్య విద్యార్థులు తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని చిన్న విషయాలకు కృంగిపోవద్దు. మత్తు పదార్థాలు, చెడు అలవాట్లకు దూరంగా ఉండండి. రోడ్లపై ప్రయాణించే సమయంలో హెల్మెట్ తప్పనిసరిగా ధరించండి. ఎవరైనా ఇబ్బందులు ఎదుర్కొంటే నేరుగా నా దృష్టికి తేవచ్చు. విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరిస్తాం, అన్నారు.జిల్లా ఎస్పీ విద్యార్థులకు విజ్ఞప్తి చేస్తూ వైద్య విద్య పూర్తి చేసి ఉన్నత శిఖరాలను అధిరోహించడం మీ లక్ష్యం. సమాజానికి సేవ చేయడం మీ ధ్యేయం. కర్నూలు మెడికల్ కాలేజీకి దేశవ్యాప్తంగా ఉన్న మంచి పేరును మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లండి, అన్నారు.ప్రిన్సిపాల్ డా. చిట్టి నరసమ్మ మాట్లాడుతూసీనియర్ విద్యార్థులు జూనియర్‌లను కుటుంబ సభ్యుల్లా చూసుకోవాలి. ర్యాగింగ్ చట్టాలు చాలా కఠినంగా ఉన్నాయి, వాటి ఉల్లంఘన భవిష్యత్తును ప్రమాదంలో పడేస్తుంది. విద్యార్థులు ఎటువంటి సమస్యైనా వెంటనే మెంటార్, హాస్టల్ వార్డెన్ లేదా నన్ను నేరుగా సంప్రదించాలి," అన్నారు.

ఏడీఎంఈ సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వైద్య విద్యను ఒక ఛాలెంజ్‌గా స్వీకరించండి. ఆ చాలెంజ్ పూర్తయ్యేంతవరకు ఆటుపోట్లను లెక్కచేయవద్దు. వైద్య విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంది, దానిపై దృష్టి పెట్టండి," అని సూచించారు.

ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్స్ డా. సాయి సుధీర్, డా. రేణుక దేవి, త్రీ టౌన్ సిఐ శేషయ్య, విభాగాధిపతులు, సీనియర్%-%జూనియర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయి పర్యటనలతో ప్రజలకు భరోసా

### తుపాను ప్రతిస్పందన చర్యల్లో నిమగ్నమైన జిల్లా అధికారులు

### ప్రాణ, ఆస్తి నష్టం జరక్కుండా చర్యల్లో జేసీ ఎస్.ఇలక్కియ, ఆర్‌డీవోలు కె.చైతన్య, కె. బాలకృష్ణ, కె.మాధురి పాత్ర కీలకం





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్28 (రిపబ్లిక్ న్యూస్)**
ఎన్‌టీఆర్ జిల్లాలో "మొంథా" తుపాను ప్రభావాన్ని ముందు గానే గుర్తించి, ప్రజల ప్రాణ%-%ఆస్తి నష్టం జరగకుండా జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ నేతృత్వంలో అధికారులు పటిష్ట చర్యలు చేపట్టారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి, తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ఏర్పాట్లు సక్రమంగా ఉన్నాయా అనే అంశాలను పరిశీలించారు.జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, నందిగామ ఆర్‌డీవో కె. బాలకృష్ణ, తిరువూరు ఆర్‌డీవో కె.మాధురి పునరావాస కేంద్రాలు, ముప్పు పొంచి ఉన్న ప్రాంతాలు సందర్శించి, స్థానిక అధికారులకు తగిన సూచనలు చేశారు. పునరావాస కేంద్రాల్లో అవసరమైన అన్ని సౌకర్యాలు ఉన్నాయా లేదా అని స్వయంగా తనిఖీ చేశారు. మండలస్థాయి విపత్తు స్పందన బృందాలు, గ్రామ%-%వార్డు సచివాలయ సిబ్బందితో సమావేశమై, ఎటువంటి అలసత్వం లేకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ కంచికచర్ల మండలంలోని పరిటాల చెరువు, వాటర్ స్టోరేజ్ ట్యాంకు, స్థానిక పునరావాస కేంద్రాలను పరిశీలించారు. నందిగామ మండలంలోని ఐతవరం గ్రామంలో వరి పొలాలు, రైతు సేవా కేంద్రం, పునరావాస కేంద్రం, నందిగామ డీవీఆర్ కాలనీ వంటి వరద ముప్పు ప్రాంతాలను పరిశీలించారు.జగ్గయ్యపేట పురపాలక సంఘ కార్యాలయం, చిల్లకల్లు ఎంపీడీవో కార్యాలయంలో సిద్ధంగా ఉంచిన విపత్తు ప్రతిస్పందన యంత్ర సామాగ్రిని, జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని, మొబైల్ టవర్‌ను కూడా ఆమె పరిశీలించారు. తుపాను సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వ సూచనలను తప్ప కుండా పాటించాలని, అవసర మైతే పునరావాస కేంద్రాలను వినియోగించుకోవాలని జేసీ ఇలక్కియ సూచించారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా వైస్సార్సీపీ కోటి సంతకాలు

### వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు






**గుత్తి అక్టోబర్ 28 (రిపబ్లిక్ న్యూస్ )**
అనంతపురం జిల్లా గుంతకల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త వై వెంకటరామ రెడ్డి ఆదేశాల మేరకు గుత్తి మండలం ధర్మపురం గ్రామం నందు గ్రామం వైయస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు అధ్యక్షతన జరిగిన రచ్చబండ"కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా గుంతకల్ నియోజకవర్గం యువ నాయకులు మంజునాథ్ రెడ్డి కి గజమాలతో సన్మానించిన ధర్మపురం గ్రామ వైయస్సార్ సీపీ నాయకులు అనంతరం అక్కడ ఏర్పాటు చేసినటువంటి రచ్చబండ కార్యక్రమంలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంతకల్ నియోజకవర్గం యువ నాయకులు మంజునాథ్ రెడ్డి మాట్లాడుతూ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణకు శ్రీకారం చుట్టడం జరిగిందని ఈ యొక్క కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణ గురించి ప్రజలలో చైతన్యం తెచ్చే విధంగా తీసుకువెళ్లాలని ప్రతి నియోజకవర్గంలో 50 నుండి 60 వేల వరకు సంతకాలు సేకరించాలని అనంతరం రాష్ట్రంలో కోటి సంతకాలు పూర్తయిన అనంతరం మన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తో పాటు పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, నియోజకవర్గం సమన్వయకర్తలతో కలిసి గవర్నర్ కి సమర్పించడం జరుగుతుందని తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో గుత్తి, మండల, పట్టణ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి గంగరాజు షఫీ బాచుపల్లి సర్పంచ్ రమేష్ వైస్సార్సీపీ ధర్మపురం సర్పంచ్ మాక్కెలా చంద్ర,ఉప సర్పంచ్ టీ. రంగస్వామి నాయకులు, రాజేంద్ర ప్రసాద్, సూరి, వెంకటేష్,గుర్రాల రామాంజినేయులు, రంగస్వామి, మనోహర్, డి. రంగస్వామి , రమేష్వైస్సార్సీపీ నాయకులుతదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# విధులకు హాజరు కాని వైద్యాధికారులకు మెమోలు జారీ

### -డి ఎం హెచ్ ఓ డాక్టర్ ఈ బి దేవి



**అనంతపురం వైద్యం, అక్టోబర్ 28, (రిపబ్లిక్ న్యూస్):**
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ.బి.దేవి జిల్లాలో పనిచేస్తున్నటువంటి ప్రాథమిక, పట్టణ వైద్యాధికారులకు, సిబ్బందికి జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. అందులో భాగంగా ప్రజలకు ప్రత్యేకమైన ఆరోగ్య సేవలు అందించాలని, తుఫాన్ ఉన్నందున అంటువ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు చేపట్టాలన్నారు. అందులో భాగంగా మంచినీటి ట్యాంకులు క్లోరినేషన్ చేయించి, ప్రజలకు ఆరోగ్యకరమైన త్రాగునీటిని అందించాలని తెలియజేశారు. తప్పక తమ విధులలో పనివేళలకు హాజరుకావాలని ఆదేశాలు జారీ చేశారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందజేసి, ఆసుపత్రికి వచ్చు పేషెంట్లు సంతృప్తి చేందే విధంగా విధులు నిర్వహించాలని తెలిపారు. ప్రాథమిక వైద్య కేంద్రాలు వెనుకబడి ఉన్నాయని దీనిపై వైద్యాధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రత్యేకంగా ప్రతి వైద్యాధికారి తమ ప్రాథమిక కేంద్రాలకు, పట్టణ కేంద్రాలకు వచ్చిన రోగులకు ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్ నమోదు చేయాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోఎవరైనా వైద్యాధికారులు గాని సిబ్బంది గాని విధులలో లేనియెడల వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విధులకు సరిగా హాజరు కాని వైద్యాధికారులకు మెమోలు జారీ చేయడం జరుగు తుందన్నారు. తిమ్మంపల్లి, నాగసముద్రం, బొమ్మనహల్ వైద్యాధికారులకు మెమో లు జారీ చేశారు. ఈ జూమ్ కార్యక్రమంలో డి.ఎల్.టి.వో. జయలక్ష్మి, ప్రోగ్రాం ఆఫీసర్స్ , డాక్టర్ జి నారాయణస్వామి, డాక్టర్ శ్రీనివాసరెడ్డి, కే సురేందర్ రెడ్డి డి.ఎస్.ఓ, ఎస్ ఓ మహమ్మద్ రఫీ, డెమో నాగరాజు, సి సుబ్రహ్మణ్యం, డిప్యూటీ హెచ్ఈఓ, ఎపిడెమిక్ సెల్ బలరాం రెడ్డి, సి, వెంకటేష్, డిప్యూటీహెచ్ ఈవో,ఎన్ హెచ్ ఎం జరీనా పాల్గొన్నారు,

# శ్రీ మాసినేని సిబిఎస్ఈ పాఠశాలలో మండల స్థాయి పోటీలు ఘనంగా ప్రారంభం.





**గుత్తి అక్టోబర్ 28 (రిపబ్లిక్ న్యూస్ )**
అనంతపురం జిల్లా గుత్తి పట్టణ శివారులో గల పెద్దవడుగూరు మండలానికి చెందిన శ్రీ సిబిఎస్ఈ పాఠశాలలో మంగళవారం మండల స్థాయి క్రీడా పోటీలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ పోటీల ప్రారంభోత్సవానికి మండల విద్యాశాఖాధికారి రాముడు, గురుప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా రాముడు మరియు గురు ప్రసాద్ మాట్లాడుతూ "ఎవరైతే ఆటలలో బాగా రానిచగలరో వారు అన్ని రంగాలలో ముందుంటారు అని హితవు పలికారు.అలాగే ఆటల వలన వాద్యార్థులకు చురుకుధనంతో పాటు ఆరోగ్యవంతులుగా కూడా ఉంటారని " వారు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. మండల వ్యాయమ ఉపాధ్యాయులు రమేష్ బాబు,రామాంజనేయులు,రామ చంద్ర,కృపా కిరణ్, భాషా,సరిత,మాధవి లత ఆధ్వర్యంలో ఈ పోటీలు విజయవంతంగా సాగాయి.పెద్దవడుగూరు మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.అండర్ -17, అండర్ -14 బాలురు, బాలికలు ఉత్సాహంగా పోటీలలో పాల్గొన్నారు. కబడ్డీ, కో-కో, 100 మీ., 200 మీ., 400 మీ., 800 మీ. పరుగులు, వాలీబాల్, షాట్‌పుట్,జావెలిన్ త్రో వంటి క్రీడా పోటీలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా శ్రీ మసినేని ఈఎం పాఠశాల కరస్పాండెంట్ శ్రీ మాసినేని సిబిఎస్ఈ పాఠశాల కరెస్పాండెంట్ అమరేంద్ర , మసినేని స్వాతి , ప్రధానోపాధ్యాయులు కళ్యాణం శంకర్,స్కూల్ ఇన్‌ఛార్జ్‌లు జొన్న పవన్,కె. చంద్రశేఖర్ రెడ్డి పోటీల నిర్వహణలో చురుకుగా సహకరించారు. అలాగే స్కూల్ వ్యాయామ ఉపాధ్యాయులు మొలక తిరుమలేశ్ , నరసింహులు , కౌసల్య పాఠశాల ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు తో కలిసి సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు.పోటీలలో పాల్గొన్న విద్యార్థులందరికీ శ్రీ మాసినేని సీబీఎస్ఈ పాఠశాల యాజమాన్యం మెడల్స్ మరియు ప్రతిమలతో విద్యార్థులను సత్కరించారు.విద్యార్థులకు

### మొంథా తుపాను నేపథ్యంలో కొండ ప్రాంతాలను పరిశీలించిన

## నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖర బాబు, ఐ.పి.ఎస్.

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అక్టోబర్28 (రిపబ్లిక్ న్యూస్)**
మొంథా తుపాను పరిస్థితుల దృష్ట్యా ప్రజల భద్రత కోసం సమగ్ర చర్యలు చేపట్టినట్లు నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖర బాబు ఐ.పి.ఎస్. తెలిపారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ఉండేందుకు గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అన్ని శాఖల అధికారు లను సమన్వయం చేసుకుంటూ పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో, ఈ రోజు కమిషనర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి లోని కొండప్రాంతాలను స్వయం గా పరిశీలించారు. కొండ చరియలు విరిగిపడే ప్రమాదం ఉన్న ప్రాంతాలను పర్యవేక్షించి, స్థానిక ప్రజలతో మాట్లాడి, తుపాను కారణంగా ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా సురక్షిత ప్రాంతాలకు లేదా జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలి పోవాలని సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ గారు మాట్లాడుతూ "మొంథా తుపాను నేపథ్యంలో ఎక్కడా ఎలాంటి ప్రాణనష్టం లేదా ఆస్తినష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాం. సిబ్బందిని అప్రమత్తం చేసి, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. వాగులు, వంకలు పొంగిన ప్రదేశాలను డ్రోన్ కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తూ, సమస్య తీవ్రతను తక్షణమే అధికారు లకు తెలియజేసే విధంగా చర్యలు చేపట్టాం. కొండ ప్రాంతాల ప్రజలను కూడా సురక్షితంగా ఉండేలా హెచ్చరికలు జారీ చేశాం," అని తెలిపారు. కమిషనర్ తో పాటు పశ్చిమ ఏసీపీ దుర్గారావు, టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ చిన్న కొండలరావు, వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ గురు ప్రకాష్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ డి.వి. రమణ, ఇన్‌స్పెక్టర్ గుణరామ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఈవీఎం, వీవీప్యాట్ గోదాముకు పటిష్ట భద్రత

### - జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అక్టోబర్28 (రిపబ్లిక్ న్యూస్)**
ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లు (ఈవీఎం), వీవీప్యాట్ల భద్రత కోసం గోదాముల్లో పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ ఆదేశించారు. ఎన్నికల కమిషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించే సాధారణ నెలవారీ తనిఖీల్లో భాగంగా, కలెక్టర్ మంగళవారం విజయవాడ గ్రామీణంలోని గొల్లపూడి గోదామును అధికారు లతో కలిసి పరిశీలించారు. తనిఖీ సందర్భంగా సీసీ కెమెరాల పనితీరు, అగ్నిమాపక పరికరాల అందుబాటు, గోదాములోని భద్రతా చర్యలను వివరంగా పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్‌లో సంతకం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ, "ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈవీఎం, వీవీప్యాట్లను భద్రపరుస్తూ, సమగ్ర తనిఖీలు నిర్వహిస్తున్నాం. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో పారదర్శకంగా ఈ ప్రక్రియ కొనసాగుతోంది," అన్నారు. అలాగే, గోదాములో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండి, సీసీ కెమెరాల పర్యవేక్షణలో గట్టి నిఘా ఉంచాలని ఆయన సూచించారు. తనిఖీ కార్యక్రమం లో డీఆర్‌వో ఎం. లక్ష్మీనర సింహం, గునుపూడి రామయ్య (తెలుగుదేశం), వై. ఆంజనేయ రెడ్డి (వైఎస్ఆర్‌సీపీ), జగడం శ్రీనివాసరావు (జనసేన), కందుల పరమేశ్వరరావు (ఆమ్ఆద్మీ పార్టీ), తరుణ్ కాకాని (బీజేపీ), కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం - ఉచిత అంబులెన్స్ సర్వీస్






**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్28 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ పట్టణానికి సమీపం లో ఉన్న చందాపురం గ్రామానికి చెందిన పాపట్ల పవన్ - కావేరి దంపతుల 12 నెలల చంటి బిడ్డ ఆరోగ్యం బాగోలేకపోవడంతో, స్థానిక పూజిత హాస్పటల్ నుండి విజయవాడ ప్రభుత్వ హాస్పటల్‌కు ఆక్సిజన్ సదుపాయంతో అత్యవసరంగా తరలించాల్సి వచ్చింది. ఈ సందర్భంలో పవన్ సోదరుడు నరేష్ నందిగామ ఆర్యవైశ్య సంఘానికి ఉచిత అంబులెన్స్ సేవ కోరగా, సంఘం వారు పెట్రోలు మరియు డ్రైవర్ బేటా చెల్లించి వెంటనే అంబులెన్స్ పంపించారు.
**ప్రత్యేక కృతజ్ఞతలు :** నందిగామ ఆర్యవైశ్య సంఘానికి ?4 లక్షల వ్యయంతో ఉచిత అంబులెన్స్ అందజేసిన మారాజు కపిలవాయి గంగాధర్ (గంగ) కు %- ఖఖ% నుండి హృదయపూర్వకధన్యవాదాలు.
ఉచిత అంబులెన్స్ కావాల్సిన వారు సంప్రదించవలసిన నంబర్: 98 490 48 238.

## వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల విస్తృత స్థాయి సమావేశం





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్28 (రిపబ్లిక్ న్యూస్)** నందిగామ పట్టణ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నందిగామ పట్టణ నాయకుల విస్తృత స్థాయి సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో మాజీ శాసన సభ్యులు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ మొండితోక జగన్మోహనరావు పాల్గొని పార్టీ కార్యకలాపాలపై, పట్టణ కమిటీల నిర్మాణం మరియు పార్టీ బలోపేతంపై నాయకులతో సమీక్ష నిర్వహించారు. డాక్టర్ జగన్మోహనరావు నాయకులకు సూచిస్తూ, త్వరితగతిన అన్ని వార్డుల కమిటీలు పూర్తి చేయాలని, అలాగే ప్రతి రెండు లేదా నాలుగు వార్డులకు క్లస్టర్ ఇన్‌చార్జీలను నియమించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ మస్తాన్, పార్టీ వివిధ హోదాలలో ఉన్న ప్రముఖ నాయకులు, వార్డు ఇన్‌చార్జీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్‌పై ప్రజల్లో అవగాహన కల్పించాలి

### - మున్సిపల్ చైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్28 (రిపబ్లిక్ న్యూస్)**నందిగామ ప్రభుత్వ విప్, స్థానిక శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ఆదేశాల మేరకు పట్టణ పరిధిలోని ఐదవ సచివాలయం లో గ్రామ సచివాలయ సభ నిర్వహించబడింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి మాట్లాడుతూ, మొంథాతుఫాను తీవ్రత దృష్ట్యా ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని, అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవా లని ఆదేశించారు. తుఫాన్ వల్ల సంభవించే నష్టాన్ని తగ్గించేం దుకు ప్రజలు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో 9వ వార్డు సచివాలయ మాజీ కౌన్సిలర్ విశ్వనాథపల్లి కృపారావు, రాటకొండ రమణ, దేవరకొండ అక్కరావు, వీసం జగదీష్, సచివాలయ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# తుఫాన్‌పై ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది

## ఎమ్మెల్యేబొండా ఉమ



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ, అక్టోబర్ 28: (రిపబ్లిక్ న్యూస్)**
వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు బంగాళాఖాతంలో ఏర్పడిన "మొంథా" తుఫాన్ రాష్ట్ర తీరాన్ని దాటబోతున్న నేపథ్యంలో ప్రభుత్వం అన్ని అవసరమైన చర్యలను చేపట్టిందని, ప్రజలు అప్రమత్తం గా ఉండాలని సెంట్రల్ నియోజక వర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొండా ఉమామహేశ్వరరావు తెలిపారు. మంగళవారం ఉదయం సింగ్ నగర్‌లోని తన క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు అధికారులు, ప్రజాప్రతినిధులు తుఫాన్ సన్నద్ధత పనుల్లో నిమగ్నమై ఉన్నారని చెప్పారు.
గత రెండు రోజులుగా నియోజక వర్గంలోని లోతట్టు ప్రాంతాలను, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సమస్య లను పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకున్నామని ఎమ్మెల్యే తెలిపారు. "తుఫాన్ ప్రభావం వల్ల రానున్న రెండు, మూడు రోజులు వర్షాలు, ఈదురుగాలులు సంభవించే అవకాశం ఉంది. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి. లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న వారు సురక్షిత ప్రదేశాలకు తరలాలి. చెట్ల సమీపంలో నివసిస్తున్న వారు జాగ్రత్తగా ఉండాలి" అని బొండా ఉమ హెచ్చరించారు.
సర్కారు ఆధ్వర్యంలో నగరంలో అనేక పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఆ కేంద్రాల్లో అవసరమైన ఆహారం, నీరు, వైద్య సేవలు, విద్యుత్ సదుపాయాలు అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. పునరావాస కేంద్రాల్లో తుఫాన్ ప్రభావిత కుటుంబాలకు ?3,000 నగదు సహాయం, 25 కేజీల బియ్యం, నిత్యావసర సరఫరాలు అందజేయనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం టెలికాన్ఫరెన్స్ ద్వారా పర్యవేక్షణ చేస్తూ, జిల్లా కలెక్టర్లు, కమిషనర్లు, ఎమ్మెల్యేలను అప్రమత్తం చేస్తున్నారని ఆయన వివరించారు. "వాతావరణ శాఖ అంచనా ప్రకారం రాత్రి తుఫాన్ తీరం దాటే అవకాశం ఉంది. గంటకు 100%-%120 కిమీ వేగంతో గాలులు వీస్తాయని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితులు తప్ప ప్రజలు ఇళ్లలోనే ఉండాలి. షాపులు, పాఠశాలలకు సెలవులు ప్రకటించాం" అని తెలిపారు.
ఇక సెంట్రల్ నియోజకవర్గంలో గతంలో వచ్చిన బుడమేరు వరదలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని, వదంతులు నమ్మవద్దని ప్రజలను కోరారు.
"పునరావాస కేంద్రాలు సెంట్రల్ నియోజకవర్గంలోని కమ్యూనిటీ హాల్స్, ప్రభుత్వ పాఠశాలలలో ఏర్పాటు చేశాం. అత్యవసర సమయాల్లో అధికారులు ఇచ్చే సూచనలు తప్పనిసరిగా పాటించాలని ప్రజలు సహకరించాలి" అని బొండా ఉమ విజ్ఞప్తి చేశారు.

## తుపాను వల్ల ప్రాణ, ఆస్తి నష్టాలు జరగకుండా

# అన్ని జాగ్రత్తలు తీసుకున్నాం

**- ఎన్టీఆర్ జిల్లా తుపాను ప్రత్యేక అధికారి %ు% సీనియర్ ఐఏఎస్ శశిభూషణ్ కుమార్**
**కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ (సీసీసీ) పరిశీలన**
**జిల్లా యంత్రాంగం చేపట్టిన తుపాను ప్రతిస్పందన చర్యలపై సంతృప్తి వ్యక్తం**
**ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచన**






**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అక్టోబర్28 (రిపబ్లిక్ న్యూస్)**
తుపాను పరిస్థితులను ఎదుర్కొ నేందుకు జిల్లా యంత్రాంగం పూర్తిగా సిద్ధంగా ఉందని ఎన్టీఆర్ జిల్లా తుపాను ప్రత్యేక అధికారి, సీనియర్ ఐఏఎస్ శశిభూషణ్ కుమార్ తెలిపారు.
మంగళవారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశతో కలిసి కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్‌ను ఆయన పరిశీలించారు. జిల్లావ్యాప్తంగా చేపట్టిన చర్యలను సమీక్షిం చారు. విపత్తు ఎదుర్కోవడానికి అవసరమైన జెసిబీలు, ట్రాక్టర్లు, ఇతర యంత్రాలను పరిశీలించారు.
తదుపరి మీడియాతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సూచనల మేరకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తిచేసిందని, కీలక శాఖల సిబ్బంది తుపాను ప్రతిస్పందన చర్యల్లో నిమగ్నమై ఉన్నారని తెలిపారు. పునరా వాస కేంద్రాలను అన్ని వసతు లతో ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. ఆస్తి, ప్రాణ నష్టాలు సంభవించకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని, ఇప్పటివరకు ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరగలేదని తెలిపారు. ఇది తీవ్రమైన తుపానుగా ఉండే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తం గా ఉండాలని సూచించారు. ప్రజలు ఏర్పాట్లు, చర్యలపై తమ అభిప్రాయాలు,సూచనలు అందించవచ్చని చెప్పారు.

**సాంకేతిక పరిజ్ఞానంతో గమనాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నాం:- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ**

కలెక్టర్ మాట్లాడుతూ, తుపాను గమనాన్ని అవేర్ వెబ్‌సైట్ ద్వారా నిరంతరం పరిశీలిస్తు న్నామని తెలిపారు. తుపాను ముప్పు ఉన్న గ్రామాలు, ప్రాంతాల ప్రజలను ఇప్పటికే అప్రమత్తం చేశామని చెప్పారు.
వర్షపు నీరు రోడ్లపై నిలవకుండా కాలువల్లో నీటిని నియంత్రిస్తు న్నామని, బుడమేరులపై ప్రత్యేక దృష్టి సారించామనిపేర్కొన్నారు.
మంగళవారం నగరంలో భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు ఇళ్లలోనే ఉండాలని, దుకాణాలు మూసి ఉంచాలని సూచించారు. రైతులు పంట కోతలు కోయ రాదని, మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లరాదని కూడా హెచ్చరించారు.


### కాంట్రాక్టర్ తుళ్ళూరు తిరుమలరావునుపరామర్శించిన జనసేన జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభాను



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట అక్టోబర్28 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట పట్టణానికి చెందిన ప్రముఖ కాంట్రాక్టర్ తుళ్ళూరు తిరుమలరావు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ శస్త్రచికిత్స చేయించుకున్నారు. ప్రస్తుతం ఆరోగ్యం మెరుగై ఇంటికి చేరిన సందర్భంగా, ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను మంగళవారం వారి షాపుకు వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భం గా ఉదయభాను తిరుమలరావు ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని త్వరగా పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షించారు. తిరుమలరావు కూడా తనను పరామర్శించడా నికి వచ్చిన ఉదయభాను కు కృతజ్ఞతలు తెలిపారు.

## జగ్గయ్యపేట నియోజకవర్గానికి నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా 11 కోట్లు నిధులు మంజూరు

### ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, ఆరోగ్యశాఖ మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట అక్టోబర్28 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట నియోజకవర్గ అభివృద్ధి పట్ల ప్రభుత్వం చూపుతున్న శ్రద్ధకు నిదర్శనం గా, నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా మొత్తం ?11 కోట్లు నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులతో: జగ్గయ్యపేట, వత్సవాయి, పెనుగంచిప్రోలు, నందిగామ మండలాల్లో17 కొత్త విలేజ్ హెల్త్ క్లినిక్స్ ?36 లక్షలు చొప్పున ఏర్పాటు చేయబడనున్నాయి. PM-ABHIM% పథకం కిందజగ్గయ్యపేట (బూధవాడ) పెనుగంచిప్రోలు (నవాబుపేట)ప్రాంతాలకు ఏ 55 లక్షలు చొప్పున నిధులు మంజూర య్యాయి. అలాగే, నాలుగు మండలాల్లో అసంపూర్తిగా ఉన్న 18 భవనాల నిర్మాణ పనులు పూర్తిచేయడానికి కూడా నిధులు కేటాయించబడ్డాయి. ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ: "జగ్గయ్యపేట నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ నిధులు మంజూర వ్వడం ఎంతో ఆనందదాయకం. ఇందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను."

# క్షేత్రస్థాయి పర్యటనలతో ప్రజలకు భరోసా

## - తుపాను ప్రతిస్పందన చర్యల్లో అధికారులు నిమగ్నం

### మొంథా తుపాను ప్రభావం నేపథ్యంలో ఎన్‌టీఆర్ జిల్లాలో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ఆధ్వర్యంలో అధికారులు క్షేత్రస్థాయిలో చర్యలు







**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్28 (రిపబ్లిక్ న్యూస్)**
జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ, ఆర్‌డీవోలు కె. చైతన్య (విజయవాడ), కె. బాలకృష్ణ (నందిగామ), కె. మాధురి (తిరువూరు)లు పునరావాస కేంద్రాలు, ముప్పు ఉన్న ప్రాంతాలను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. పునరావాస కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, ఆహారం, వైద్యసదుపాయాలు తదితర ఏర్పాట్లు సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలించారు. మండల, గ్రామ, వార్డు స్థాయి విపత్తు స్పందన బృందాలను అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. జేసీ ఇలక్కియ కంచికచర్ల మండలంలోని పరిటాల చెరువును, స్థానిక పునరావాస కేంద్రాన్ని, వాటర్ స్టోరేజ్ ట్యాంక్‌ను పరిశీలిం చారు. అలాగే నందిగామ మండలంలో ఐతవరం గ్రామంలోని వరి పొలాలు, రైతు సేవా కేంద్రం, డీవీఆర్ కాలనీ వంటివి పరిశీలించారు.
ప్రజలు తుపాను సమయంలో అప్రమత్తంగా ఉండి, ప్రభుత్వ సూచనలు పాటించాలని, అవసరమైతే పునరావాస కేంద్రాలను వినియోగించు కోవాలని జాయింట్ కలెక్టర్ సూచించారు.

# ఎదురెదురుగా ఢీకొన్న రెండు ఆర్టీసీ బస్సులు

## 20 మందికి తీవ్ర గాయాలు ఆరుగురు పరిస్థితి విషమం



**పుంగనూరు ప్రతినిధి అక్టోబర్ 28 రిపబ్లిక్ న్యూస్**
పుంగనూరు మండలం గూడూరుపల్లి సమీపంలో ఎదురెదురుగా ఢీకొన్న ఆర్టీసీ బస్సులు. ఇసుక ట్రాక్టర్ను ఓవర్ టాక్ చేయబోయే ఎదురుగా వస్తున్న ఆర్టిసి బస్సును ఢీకొన్న ఆర్టీసీ బస్సు. 20 మందికి గాయాలు, ఆరుగురు పరిస్థితి విషమం. గాయపడిన ప్రయాణికులు 108 ద్వారా పుంగనూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రూ.2,31,254 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి

# చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే బొండా ఉమా

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ, అక్టోబర్ 28: (రిపబ్లిక్ న్యూస్)**
సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొండా ఉమామహేశ్వరరావు మంగళవారం ఉదయం సింగ్ నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, నియోజకవర్గ పరిధిలోని 28వ డివిజన్ భానునగర్ మరియు 31వ డివిజన్ శ్రీనగర్ ప్రాంతాలకు చెందిన 6 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.2,31,254 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి (%జవీ=ఖీ%) చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ"సెంట్రల్ నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి వైద్య ఖర్చుల భారం తగ్గించేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నాం. అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో సహాయం అందేలా నిరంతరం ప్రయత్ని స్తున్నాం. ఇది ప్రజల పట్ల ప్రభుత్వ బాధ్యతను ప్రతిబింబిం చే పథకం," అని పేర్కొన్నారు.అదే విధంగా ఆయన అన్నారు. "2014 నుండి 2019 వరకు నేను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో దాదాపు రూ.30 కోట్ల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి సహాయాన్ని అందించాం. ప్రజలకు అండగా నిలవడం మా ధ్యేయం.



ఒక పని చేసే ఎమ్మెల్యే ఉంటే ప్రజల సమస్యలు వేగంగా పరిష్కార మవుతాయి. మా పనితీరును ప్రజలు, మీడియా గమనిస్తు న్నారని నమ్మకం," అన్నారు.
ఇంకా ఆయన వెల్లడిస్తూ"ప్రతి డివిజన్ నుంచి మా కార్యాలయానికి వచ్చే ప్రతి దరఖాస్తును పరిశీలించి, అర్హులైన వారికి చెక్కులు అందజేస్తున్నాం. ఈ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుంది," అని తెలిపారు. అలాగే ఆయన పేర్కొన్నారు "ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా 140 రకాల వ్యాధులకు ఉచిత వైద్యసేవలు అందిస్తున్నాం. ఇది పేద ప్రజలకు ఒక వరం. ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యం పొందిన వారు తమ బిల్లులు సమర్పిస్తే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందు తుంది.



అదనంగా ప్రతి వ్యక్తికి రూ.25 లక్షల విలువైన హెల్త్ ఇన్సూరెన్స్ కూడా ఈ ప్రభుత్వం అందిస్తోంది. ప్రజల ఆరోగ్యం, శ్రేయస్సు మా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత," అని చెప్పారు. సహాయం పొందిన లబ్ధిదారులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు కు, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు కు మరియుతెలుగుదేశం ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు: కార్పొరేటర్ వీరమాచినేని లలిత, మాజీ కార్పొరేటర్ పిన్నమరాజు త్రిమూర్తి రాజు, ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ఘంటా కృష్ణమోహన్, దేవరపు మాల్యాద్రి, గొర్లె శ్రీను, సోమి నాయుడు, జోగినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అధర్మం మీద ధర్మమే గెలిచింది..






**శాంతిపురం (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 28)** ఏడు సంవత్సరాల నిరీక్షణ ఫలితం న్యాయం గెలిచింది.. పేదల లాయర్ శ్రీకాంత్ సురేష్ గారికి, దుశ్శాలువ, గజమాల, మిఠాయి తినిపించి సంబరం జరుపుకున్న.... %MRPS% – దళిత ఉద్యమ నేతలు.. వివరాల్లోకెళితే సరిగ్గా ఏడు సంవత్సరాల క్రితం శాంతిపురం మండలం నాయన పల్లి వద్దగల ప్రభుత్వ భూమిని అంబేద్కర్ భవనంకు అడగడం అందుకు కొంతమంది అడ్డు రావడం మహిళ ద్వారా తప్పుడు కేసు బనాయించి రిమాండ్కు సైతం పంపించారు పేదల బారిష్టర్ (లాయర్ ) శ్రీకాంత్ సురేష్ గారు, డబ్బు లేని నిరుపేదల మైన మా పక్కన నిలబడి అర్ధ రూపాయి ఆశించకుండా ఫ్రీగా కేసును నడిపిస్తూ రావడం ఆ కేసుకు సంబంధించి ఈరోజు తుది తీర్పు రావడంతో అధర్మం మీద ధర్మమే గెలిచింది మా కోసం అర్ధరూపాయి ఆశించకుండా న్యాయం పక్షాన నిలబడి గెలిపించిన పేదల లాయర్ శ్రీకాంత్ సురేష్ గారిని ఘనంగా దృశ్యాలువ గజమాల వేసి సత్కరిస్తూ ఆజన్మాంతం దళితులు మాదిగలు -%MRPS% నాయకులు రుణపడి ఉంటామని తెలిపారు భవిష్యత్తులో ఇలాంటి పేదల లాయర్ ఉండడం వల్ల పేదలకు న్యాయం జరగడమే కాకుండా ఆర్థిక భారాన్ని తగ్గిస్తూన్నా సామాన్య వ్యక్తి శ్రీకాంత్ సురేష్ గారు అంటూ హర్షం వ్యక్తం చేశారు.. దళిత ఉద్యమ నేత లు %+% దేవరాజ్ మాదిగ, కుమార్, ఎమ్మార్పీఎస్ నాయకులు రవీంద్ర, రామకృష్ణ, కాంతప్ప, చంద్ర, ఆనందప్ప తదితరులు పాల్గొన్నారు.. అందరి కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు లాయర్ కి కృతజ్ఞతలు తెలియజేసుకున్నారు

## ప్రమాద పరిస్థితిలో ఉన్న చింతలకుంటను

# సందర్శించిన మండల అధికారులు





**చౌడేపల్లి అక్టోబర్ 28 రిపబ్లిక్ న్యూస్** మండలంలోని బూరగపల్లి వద్ద గల చింతలకుంట లోకి ఇటీవల కురుస్తున్న వర్షాలకు నీరు చేరాయి ముంత తుఫాను మూలంగా ప్రమాద పరిస్థితిలో చెరువు ఉండడంతో రైతుల సమాచారం మేరకు మండల స్థాయి అధికారులు చెరువును సందర్శించారు ప్రమాదకర స్థితిలో ఉన్న నీరుని మరువకుండా తరలించేలా చర్యలు తీసుకున్నారు. రాబోయే కాలంలో కల్వర్టును నిర్మిస్తామని వారికి హామీ ఇచ్చారు రైతులు గ్రామస్తుల సలహా మేరకు మరో నీటిని మళ్ళించేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లీలా మాధవి, ఇరిగేషన్ డిఈఈ బాబు రాజేంద్రప్రసాద్, ఆయకట్టు రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎద్దులకుంట చెరువుకు కల్వర్టును నిర్మించిన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి



**చౌడేపల్లి అక్టోబర్ 28 రిపబ్లిక్ న్యూస్**
మంతా తుఫాన్ మూలంగా మండలంలోని పలు చెరువులు కుంటలు నిండుకుండలా మారాయి. ఈ క్రమంలో గడ్డం వారి పల్లి పంచాయతీ తెల్ల నీళ్లపల్లి సమీపంలోని ఎద్దులకుంట తుఫాన్ ప్రభావం మూలంగా నిండుకుండలా మారింది. మరవ నీరు ప్రమాద పరిస్థితుల్లో ఉండగా వెంటనే స్పందించిన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి కుంటను సందర్శించారు. యుద్ధ ప్రాతిపదికన కుంటకు కల్వర్టును ఏర్పాటు చేసి నీటిని దిగువ ప్రాంతానికి సురక్షితంగా వెళ్లే ఏర్పాటు చేశారు దీంతో చెరువు మొరవా ప్రమాదం తప్పింది. అదేవిధంగా మండల వ్యాప్తంగా ఎలాంటి ప్రమాదం సంభవించకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని వారికి గువ్వల రమేష్ రెడ్డి సూచించారు.తెల్లనీలపల్లి ఎద్దలకుంట కల్వర్టును యుద్ధ ప్రాతిపదికన నిర్మించి ప్రమాదం నుంచి బయటపడేసిన తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డికి రైతులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# మేమున్నామంటూ ఆర్డీవోల భరోసా

## క్షేత్ర స్థాయిలో కె.చైతన్య, కె. బాలకృష్ణ, కె.మాధురిల విస్తృత తనిఖీలు





**ఎన్టీఆర్ జిల్లా అక్టోబర్28 (రిపబ్లిక్ న్యూస్)**
ఎన్‌టీఆర్ జిల్లాలో ఇటీవల వర్షాలతో ఏర్పడిన పరిస్థితుల ను దృష్టిలో ఉంచుకుని, జిల్లా ఆర్డీవోలు విస్తృతంగా పర్యటించి పలు సూచనలు చేశారు. ప్రజల భద్రత కోసం పునరావాస చర్యలను పర్యవేక్షించారు.
విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య మంగళవారం విజయవాడ అర్బన్ పరిధిలోని చిట్టినగర్, గుణదల, మొగల్రాజ పురం ప్రాంతాల్లో కొండచరియల ముప్పు ఉన్న ప్రాంతాలను పరిశీలించి, ప్రజలకు అప్ర మత్తత సూచనలు చేశారు. ఇప్పటివరకు సుమారు 500 కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించారు.
అలాగే ప్రమాదకరంగా ఉన్న ఆర్‌టీఏ కార్యాలయం గోడ అంచున నివసిస్తున్న 13 కుటుంబాలను ఖాళీ చేయించి పునరావాస కేంద్రాలకు తరలించారు. వీఎంసీ, ఆర్ %ఆ% బి శాఖల సహకారంతో శిథిలా వస్థలో ఉన్న గోడను తొలగిం చారు. మాచవరం అంబేద్కర్ కమ్యూనిటీ హాల్, ఆర్‌ఆర్ పేట పునరావాస కేంద్రాలు, మరియు దుర్బల భవనాలను పరిశీలిం చారు. అదనంగా బుడమేరు కాలువ ప్రవాహాన్ని మధ్యకట్ట నుండి గూడవల్లి వరకు పర్యవేక్షించారు. తిరువూరు ఆర్డీవో కె.మాధురి ఎ.కొండూరు, రెడ్డిగూడెం, విస్సన్నపేట మండలాల్లో విస్తృత పర్యటనలు నిర్వహించారు. ఆయా మండలాల రాపిడ్ రెస్పాన్స్ టీమ్స్ తో సమావేశమై తక్షణ చర్యల ప్రణాళికను సమీక్షించారు. ఎ.కొండూరు ఎంపీడీవో కార్యాలయం వద్ద సిద్ధంగా ఉంచిన యంత్ర సామాగ్రిని పరిశీలించారు. కంభంపాడు, శ్రీరాంపురం, రెడ్డిగూడెం, విస్సన్నపేట మండలాల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల సన్నద్ధతను తనిఖీ చేశారు. నందిగామ ఆర్డీవో కె. బాలకృష్ణ అనాసాగరం, నందిగామ బీవీఆర్ కాలనీ వంటి లోతట్టు ప్రాంతాలను పర్యటించారు. జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ తో కలిసి ఐతవరం గ్రామంలో వరి పొలాలు, రైతు సేవా కేంద్రం, పునరావాస కేంద్రం, నందిగామ లో వరద ముప్పు ఉన్న ప్రాంతా లను పరిశీలించారు. జగ్గయ్యపేట పురపాలక కార్యాలయంలో విపత్తు నిరోధక సామగ్రి సిద్ధస్థితిని, జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని కూడా పరిశీలించారు.

**ప్రజల కోసం భరోసా :**
ఆర్డీవోలు ప్రజలను అప్రమత్తంగా ఉండాలని, పునరావాస కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ ప్రజల పక్కన ఉంటుందని భరోసా ఇచ్చారు.

# నేటి నుంచి సిసిఐ ద్వారా కొనుగోళ్లు

## పత్తి కనీస మద్దతు ధర రూ.8,100గా నిర్ణయం

## వివరాలు వెల్లడించిన మంత్రి అచ్చన్నాయుడు

అమరావతి,**అక్టోబర్28 (రిపబ్లిక్ న్యూస్)** రాష్ట్రంలో పత్తి రైతులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. బుధవారం నుంచే పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభంకానున్నాయి. పత్తి కనీస మద్దతు ధర రూ.8,100గా నిర్ణయించారు. రాష్ట్ర రైతాంగానికి ఉపశమనం కల్పించేలా, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాలు నేటి నుంచి ప్రారంభించాలని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం మొంథా తుపాను తీవ్రత నేపథ్యంలో రైతులు నష్టపోకుండా ఉండేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 30 కొనుగోలు కేంద్రాలలో తక్షణమే పత్తి సేకరణ చేపట్టాలని సీసీఐ, సంబంధిత అధికారులకు మంత్రి ఆదేశించారు.ఈ సంవత్సరానికి 4.56 లక్షల హెక్టార్లలో పత్తి సాగు అయింది. సుమారు 8 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి రావొచ్చని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన క్వింటాలుకు రూ. 8,110/- కనీస మద్దతు ధరను రైతులకు అందించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. పత్తి అమ్ముకోవాలనుకునే రైతులు కొనుగోలు పక్రియను సక్రమంగా పాటించాలని సూచించారు. రైతులు ముందుగా రైతు సేవా కేంద్రాల ద్వారా తమ వివరాలను సీఎం యాప్‌లో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ ద్వారా నమోదు చేసుకోవాలని తెలిపారు.

# తుపాను వల్ల ప్రాణ, ఆస్తి నష్టాలు జరగకుండా చర్యలు

## సహాయాక చర్యలపై సీనియర్ అధికారి శశిభూషణ్ కుమార్

## కలెక్టరేట్ లోని కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా పరిశీలన

**విజయవాడ,అక్టోబర్28 (రిపబ్లిక్ న్యూస్)** సాంకేతిక పరిజ్ఞానంతో తుపానును ఎదుర్కోవడానికి జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా ఉందని ఎన్టీఆర్ జిల్లా తుపాను ప్రత్యేక అధికారి, శశిభూషణ్ కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ తో కలసి కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ ను ఆయన పరిశీలించి, జిల్లావ్యాప్తంగా చేపట్టిన చర్యలను అడిగి తెలుసుకున్నారు. విపత్తు ఎదుర్కోవడానికి అవసరమైన జెసిబి, ట్రాక్టర్లు, యంత్రాలను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... గౌరవ ముఖ్యమంత్రి సూచనల మేరకు జిల్లా యంత్రాంగం




అన్ని ఏర్పాట్లు చేసిందని, కీలక శాఖల సిబ్బంది తుపాను ప్రతిస్పందన చర్యలలో నిమగ్నమై ఉన్నారని చెప్పారు. అన్ని వసతులతో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశారని, క్షేత్రస్థాయి యంత్రాంగమంతా సమర్థవంతంగా పనిచేస్తోందని చెప్పారు. అవసరమైన యంత్రాలు, సామాగ్రి అందుబాటులో ఉన్నాయని, ఆస్తి ప్రాణ నష్టాలు సంభవించకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నారని చెప్పారు. ఇప్పటివరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని తెలిపారు. ఇది తీవ్ర తుపాను అని, ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు ఏర్పాట్లు, చర్యలపై తమ ఫీడ్ బ్యాక్ ఇవ్వొచ్చని చెప్పారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ... అవేర్ వెబ్సైట్ ద్వారా తుపాను గమనాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే తుపాను ముప్పు పొంచి ఉన్న గ్రామాల, ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశామని చెప్పారు. వర్షపు నీరు రోడ్లపై నిలవకుండా కాలువల్లోని నీటిని నియంత్రిస్తున్నామని, బుడమేరుపై దృష్టి సారిస్తున్నామని చెప్పారు. మంగళవారం నగరంలో భారీ వర్షం కురుస్తుందన్న హెచ్చరికల నేపథ్యంలో నగరవాసులు బయట తిరగవద్దని, దుకాణాలు మూసి ఉంచాలని సూచించారు. రైతులు పంట కోతలు కోయరాదని, మత్స్యకారులు సముద్రంలోకి వెళ్ళవద్దని సూచించారు.

# ప్రతి పంటను తప్పనిసరిగా ఈ-క్రాప్‌లో నమోదు చేయాలి





## జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 28)**
రైతులు పండించే ప్రతి పంటను తప్పనిసరిగా ఈ-క్రాప్ యాప్‌లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. మంగళవారం తుగ్గలి మండలం రాతన గ్రామంలో రైతులు ఉల్లి గ్రేడింగ్ చేస్తున్న విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో నేరుగా మాట్లాడి పంటల వ్యయాలు, మార్కెట్ పరిస్థితులు, ఉత్పత్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులు ఉల్లి పంట సాగు ఎకరాకు సుమారు రూ.75 వేల నుండి రూ.1 లక్ష వరకు ఖర్చవుతుందని వివరించగా, కలెక్టర్ వారి కష్టాన్ని ప్రశంసించారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారులతో సమీక్షించి పరిష్కార మార్గాలను సూచించారు.మండల వ్యవసాయ శాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, తుగ్గలి మండలంలో మొత్తం 21 వేల మంది రైతులు 25 వేల హెక్టార్లలో పంటలు సాగు చేస్తున్నారు. ఇందులో కందులు, సజ్జలు, పత్తి, టమోటా, ఉల్లి ప్రధాన పంటలుగా ఉన్నాయి. వీటిలో ఉల్లి పంటను 941 మంది రైతులు 2051 ఎకరాల్లో సాగు చేస్తున్నారు.కలెక్టర్ డా. ఏ. సిరి మాట్లాడుతూ రైతులందరూ తమ పంట వివరాలను ఈ-క్రాప్ యాప్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలి. ఈ నమోదు ద్వారా పంట బీమా, సబ్సిడీలు, మరియు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సులభంగా అందుతాయి. అధికారులు సకాలంలో ఈ-క్రాప్ నమోదు పూర్తి అయ్యేలా పర్యవేక్షించాలి," అని ఆదేశించారు. కార్యక్రమంలో పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్‌తో పాటు వ్యవసాయ, సహకార శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దళితుల ఆత్మగౌరవ ప్రదర్శన ను విజయవంతం చేద్దాం

**ౢజస్టిస్ గవాయ్ పై దాడికి నిరసనగా ఛలో హైదరాబాద్ ..- ఎమ్మార్పీఎస్ పిలుపు**



**ఎమ్మిగనూరు, అక్టోబర్, 28,(రిపబ్లిక్ న్యూస్):**
నవంబర్ ఒకటిన ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మిగనూరు , నందవరం మండలాల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఎం సీ గిడ్డయ్య మాదిగ , పూలచింత పెద్దయ్య మాదిగ , మంత్రాలయం నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ కో ఇన్చార్జ్ ముగతి ప్రతాప్ కుమార్ మాదిగ , తెలుగుదేశం పార్టీ పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు పందికోన ఈరన్న పిలుపునిచ్చారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల ఆరవ తారీఖున సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీ ఆర్ గవాయ్ పై దాడి చేసిన రెండు వారాలు పూర్తయినా నిందితుడిపై ఎటువంటి కేసు నమోదు చేసి అరెస్టు చేయకుండా చేస్తున్న జ్యాప్యానికి నిరసనగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపు మేరకు ఛలో హైదరాబాద్ కార్యక్రమం లో భాగంగా లక్షల మంది దళితులతో జరగబోయే దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శనకు ఎమ్మిగనూరు , నందవరం మండలాల నుండి దళితులు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు

ఈ కార్యక్రమంలో కడిమెట్ల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఎస్ ప్రభుదాస్ మాదిగ , పూలచింత ఈరన్న మాదిగ , వివిధ గ్రామ కమిటీల అధ్యక్షులు పాల్గొన్నారు .

# ఫీజు రీయింబర్స్మెంట్ మొత్తాన్ని తక్షణం విడుదల చేయాలి

## రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమానికి సిద్ధమైన (డి ఎస్ ఎఫ్) విద్యార్థి సంఘం

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 28)**
ఫీజు రీయింబర్స్మెంట్ మొత్తాన్ని పూర్తి స్థాయిలో విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ డి.ఎస్.ఎఫ్ ఆధ్వర్యంలో కర్నూలు కలెక్టరేట్ సమీపంలోని గాంధీ విగ్రహం వద్ద విద్యార్థులు ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి (డి ఎస్ ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు ధనాపురం ఉదయ్, రాష్ట్ర కార్యదర్శి బాలు మాట్లాడుతూ
రాష్ట్రవ్యాప్తంగా ?6400 కోట్ల బకాయిలు ఉన్నప్పటికీ ప్రభుత్వం కేవలం ?400 కోట్లు మాత్రమే విడుదల చేయడం విద్యార్థుల పట్ల నిర్లక్ష్యానికి నిదర్శనమని




తెలిపారు.
విద్యాసంస్థలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, ఇది విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.
ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాన్ని తీవ్రతరం చేయనున్నట్లు (డి ఎస్ ఎఫ్) నేతలు హెచ్చరించారు. ఈ ధర్నాలో (డి ఎస్ఎఫ్ ) నాయకులు చిన్న నిఖిల్, మహానంది హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖలో ఉద్యోగం పేరిట రూ. 3. 10 లక్షల మోసం

**ఎమ్మిగనూరు, అక్టోబర్, 28,(రిపబ్లిక్ న్యూస్):**
వ్యవసాయ శాఖలో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి రూ. 3 లక్షల 10 వేలు తీసుకుని మోసం చేశాడని నందవరం మండలం ముగతి గ్రామానికి చెందిన ఈడిగ భారతి జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ కు ఫిర్యాదు చేశారు. డబ్బులు తీసుకున్న తర్వాత ఉద్యోగం ఇవ్వకపోగా, తిరిగి కూడా ఇవ్వలేదని ఆమె పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.



# విద్యారంగ సమస్యలు పరిష్కారానికై బస్సు జాత జయప్రదం చేయండి.

**పెండింగ్లో ఉన్న 6,400 కోట్ల బకాయిలు విడుదల చేయాలి.**

**ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పిపిపి విధానంలో ప్రైవేటీకరణ విధానాన్ని విరమించుకోవాలి.**


**- జీవో నెంబర్ 107,108,77 జీవోలను రద్దు చేయాలి -ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్ లలో మౌలిక వసతులు కల్పించాలి.**

**ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. షాబీర్ భాష - జూనియర్ కళాశాల నందు గోడ పత్రికలు విడుదల**



**ఎమ్మిగనూరు, అక్టోబర్, 28,రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఇచ్చాపురం నుంచి హిందూపురం వరకు అక్టోబర్ 22 వ తేది నుంచి నవంబర్ 12 వ తేది వరకు జరుగుతున్న బస్సు జాత జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.షాబీర్ భాష పిలుపునిచ్చారు.అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు బస్సు జాతా గోడ పత్రికలను విడుదల చేయడం జరిగింది ప్రతి మండలంలో జూనియర్ కళాశాల నియోజకవర్గం లో డిగ్రీ, పాలిటెక్నిక్ మరియు ఐటిఐ కళాశాలల ను ఏర్పాటు చేయాలన్నారు ప్రభుత్వ జూనియర్, డిగ్రీ విశ్వవిద్యాలయంలో విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న బస్సు జాతాలో భాగంగా నవంబర్ 12 తేదీన అనంతపురంలో ముగింపు సభకు విద్యార్థులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి ఖాదర్, సహాయ కార్యదర్శి సమీర్, దస్తగిరి, నాయకులు హాజీ, వీరేష్, హనీఫ్,మణికంఠ, శైక్షవలి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు-లారీ ఢీ : ఒకరు మృతి, 7 మందికి గాయాలు





**అవుకు అక్టోబర్ 28 (రిపబ్లిక్ న్యూస్)**
అవుకు రిజర్వాయర్ సమీపంలోని మలుపు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక మహిళ మృతి చెందగా, మరో ఏడుగురికి గాయాలు అయ్యాయి.బనగానపల్లె డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు బనగానపల్లె నుండి తాడిపత్రి వైపు వెళ్తుండగా, ఎదురుగా వస్తున్న AP39 UQ 1009 నంబరు గల లారీ అతివేగంగా అజాగ్రత్తగ బస్సును ఢీకొటడం తో బస్సులో ప్రయాణిస్తున్న అవుకు మండలం శివవరం గ్రామానికి చెందిన చాకలి లక్ష్మీదేవి (50) ఘటనా స్థలంలోనే మృతి చెందారు. గాయపడిన ఏడుగురిని మెరుగైన చికిత్స కోసం నంద్యాల %ు% కర్నూలు ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాజారెడ్డి తెలిపారు.



# రాయికల్ కొత్త మున్సిపాలిటీ భవనము పనులు ఎప్పుడు ప్రారంభిస్తారు..

## రాయికల్ పట్టణ ప్రజల డిమాండ్

**రాయికల్ పట్టణం, అక్టోబర్ 28, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో కొత్త మున్సిపల్ భవనాన్ని ప్రారంభించి 10 నెలల కావస్తుంది ఇంతవరకు ఆట్టి నిర్మాణ పనులు పూర్తికాలేవని ప్రజలు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారు
రాయికల్ నడిబొడ్డున రాయికల్ గ్రామపంచాయతీ మునిసిపాలిటీ అయిన తర్వాత కొత్తభావనము నిర్మాణము పూర్తి కాకున్నా 25 జనవరి నా ప్రారంభించరు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ చేసినా ఇప్పటివరకు భావనము పూర్తికాలేదాని దీనివల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు దాదాపు ఒకటవ వార్డు నుండి మున్సిపాలిటీ పోవాలంటే



మూడు కిలోమీటర్ల అవుతుంది
తప్పనిసరిగా ఆటోలను ఆశ్రయించాలి ఆటోకు100రూపాయలు ఖర్చు ఈ విధంగా నష్టపోతున్నారని వెంటనే అద్దె భవనం నుండి నూతన భవనానికి ఎప్పుడు మార్పు జరుగుతుందో తెలియని పరిస్థితి వుంది పట్టణ ప్రజలు ఇప్పటికైనా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాజీ మంత్రి జీవన్ రెడ్డి కలుగజేసుకొని కొత్త భవనంలో నుండి పనులు ప్రారంబి%శీ%చాలని రాయికల్ పట్టణ ప్రజల కొరుతున్నారు ఇది ఇలా ఉండగా రాయికల్ మున్సిపాలిటీ భవనం నుండి దసరా తర్వాత దీపావళి వరకు ప్రారంభిస్తామన్న మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ తేలిపారు కాని ఇంతవరకు మున్సిపల్ కొత్త భవనం నుండి కార్యకలాపాలు జరుగడము లేదని రాయికల్ పట్టణ ప్రజలు ఆరో స్తున్నారు

# మొంథా తుపాను నేపథ్యంలో కొండప్రాంతాల ప్రజల భద్రతకు పకడ్బందీ చర్యలు

## - మంత్రి సత్యకుమార్ యాదవ్

**ఎన్‌టీఆర్ జిల్లా, విజయవాడ అక్టోబర్ 28 (రిపబ్లిక్ న్యూస్)**
మొంథా తుపాను ప్రభావం నేపథ్యంలో ఎన్‌టీఆర్ జిల్లాలోని కొండప్రాంతాల ప్రజల భద్రత కోసం ప్రత్యేక చర్యలు చేపట్టి నట్లు రాష్ట్ర వైద్య మరియు ఆరోగ్య శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ ఆధ్వర్యంలో సమన్వయ శాఖలతో పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు మంత్రి వివరించారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ మంగళవారం విజయవాడ కలెక్టర్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించి రెవెన్యూ, పంచాయతీరాజ్, మునిసిపల్, వ్యవసాయం, ఇరిగేషన్, అగ్నిమాపక తదితర శాఖల అధికారులతో ప్రస్తుత పరిస్థితులపై సమీక్ష నిర్వహిం చారు. రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ (%ాణహీా%), ఆర్‌టీజీఎస్ సూచనల మేరకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు.జిల్లాలో అత్యంత ప్రమాదం ఉన్న ప్రాంతాల ప్రజలను ముందస్తుగా పునరావాస కేంద్రాలకు తరలించామని, అవసరమైన అన్ని సదుపాయా లు కల్పించామని మంత్రి వివరించారు. నిండు గర్భిణీల తో పాటు అత్యవసర వైద్య సహాయం అవసరమైన వారిని గుర్తించి సమీప ఆసుపత్రులకు తరలించి సేవలు అందిస్తున్నట్లు



తెలిపారు. దుర్బలంగా ఉన్న 25 రహదారులు, ఆరు చెరువులను గుర్తించి ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నట్లు వెల్లడించారు. అన్ని పీహెచ్‌సీల పరిధిలో అత్యవసర వాహనాలను సిద్ధంగా ఉంచామని, 108 మరియు 104 సేవల ద్వారా సమర్థవంతంగా వైద్య సహాయం అందిస్తున్నట్లు మంత్రితెలిపారు.
వర్షాలు ఆగిన తరువాత కూడా అంటురోగాలు వ్యాప్తి చెంద కుండా వైద్య ఆరోగ్య శాఖ ఇతర విభాగాలతో కలిసి పర్యవేక్షణ కొనసాగిస్తోందని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి అధికారుల సూచనలను పాటించాలని ఆయన సూచించారు. తర్వాత మంత్రి సత్యకుమార్ యాదవ్, జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ, విజయవాడ మునిసిపల్ కమిషనర్ ధ్యానచంద్రతో కలిసి విజయవాడ అర్బన్ పరిధిలోని చిట్టినగర్ రాకేష్ ఈఎం హైస్కూల్ పునరావాస కేంద్రాన్ని





సందర్శించారు. అక్కడ తలదాచుకున్న ప్రజలతో మాట్లాడి వారి అవసరాలు, సౌకర్యాలు తెలుసుకున్నారు. ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేసిన మంత్రి ప్రజలకు భరోసా కల్పించారు %-% "ఆందోళన చెందాల్సిన అవసరం లేదు, ప్రభుత్వం మీతో ఉంది" అని తెలిపారు.

## మై మరచి ప్రయాణం చేస్తే

# ప్రాణాలు హారీ

- ఐదు అడుగుల పైకి ఇనుప విద్యుత్ స్తంభం
- నిర్లక్ష్యాన్ని వీడని విద్యుత్ అధికారులు
- మరిచి బిగించిన విద్యుత్ సిబ్బంది

**అనంతపురం విద్యుత్తు, అక్టోబర్ 28, (రిపబ్లిక్ న్యూస్):** ఆదమరిస్తే తలలు పగిలిపోతాయి. హుటా హుటిన ఆసుపత్రులకు తీసుకుపోయినా సరే ప్రాణాలు దక్కవు. దీంతో ఆ కుటుంబాలు వీధిన పడక తప్పదు. ప్రమాద వ్యక్తికి అప్పులు చేసి ఎంత ఖర్చుపెట్టినా సరే... ఆ ప్రాణాలు నిలువవు. వీటిని తలుచుకుంటేనే ఒళ్ళు గగుర్పాటుకు గురవుతుంది. ఒక్కసారిగా నరాలు తెగిపోయేంత పనవుతుంది. ఊహకు అందని ఈ పరిణామాల ప్రభావం మనిషిపై ఎంత దిగుప్పానికి గురవుతుందో మాటలు వర్ణనాతీతం. ఇలాంటి వాటిని గుండెను రాయి చేసుకుని వినాల్సి వస్తే.... ఆ ప్రమాదం ఎంత భయంకరమైనదో ఇట్టే తెలిసిపోతుంది. అందులో భాగంగానే ... నగరంలో వందల వాహనదారులు రాకపోకలను సాగిస్తుంటారు. విద్యుత్ అధికారులు ఇనుప విద్యుత్ స్తంభం ఐదు అడుగుల పైకి మాత్రమే క్లాక్ టవర్ బ్రిడ్జి సైడ్ వాల్ కు ఇనుప ప్లేటుపై బిగించి మరిచిపోయారు.

వివిధ వాహనదారులు ... క్లాక్ టవర్ మీదుగా సీఎంఆర్ షాపింగ్ మాల్ దారి గుండా కోర్టు రోడ్డు కు వెళ్లేదారిలో ఇనుప విద్యుత్ స్తంభం ఐదు అడుగుల పైన మాత్రమే ఉంది. వివిధ వాహనదారులు మరిచి గోడ వైపుకు ప్రయాణం చేస్తే వారి తలలు పగిలిపోతాయి. దీంతో ఆ కుటుంబం రోడ్డున పడాల్సి వస్తుంది. ఐరన్ బ్రిడ్జి ప్రారంభోత్సవానికి మునిపే అధికారులు ఆ ఇనుప విద్యుత్ స్తంభాన్ని వేయకుండా ఉండాల్సి ఉంది. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో విద్యుత్ సిబ్బంది ఇనుప విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేశారు. దీంతో వివిధ వాహనదారులు ప్రయాణంలో ఇబ్బందులకు గురవుతున్నారు. 20 అడుగుల రోడ్డు వెడల్పుతో ఉన్న ఆ రహదారి గుండా ద్విచక్ర వాహనదారులు, ఆటో లు, కారులు రాకపోకలు కొనసాగిస్తున్నారు. అంతేకాక ఆ దారి ప్రయాణంలో ఒక వాహనం మరో వాహనాన్ని దాటుకొని వెళ్లే విధానంలో



కానీ, ఒక కారుని దాటుకొని ద్విచక్ర వాహనదారుడు ప్రయాణం సాగించాల్సి వస్తున్నప్పుడు ప్రమాదవశాత్తు గోడ వైపున ప్రయాణం చేస్తే తలలు పగిలిపోతాయి. ఇరుకుగా ఉన్న రహదారిలో ఇనుప విద్యుత్తు స్తంభాన్ని క్రింద భాగంలో బిగించడం వల్ల వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నామని, క్రిందనే ఇనుప ప్లేట్ పై బిగించిన విద్యుత్ స్తంభాన్ని అక్కడి నుంచి తొలగించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

### కాంట్రాక్టర్ల కమిషన్ల కక్కుర్తి

నగరంలో ప్రధాన రహదారులు గూండా కాంట్రాక్టర్లు కక్కుర్తికి పడి ఇనుప విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు. ఇనుప విద్యుత్ స్తంభాలను ఎక్కడ ఏర్పాటు చేయాలి అనే పరిజ్ఞానం లేకుండా ఏర్పాటు చేశారు. ఏర్పాటుచేసిన ఇనుప విద్యుత్ స్తంభాలకు బిల్లులు చేసుకుని పబ్బం గడిపారు. కొన్ని లక్షలకు కాంట్రాక్ట్ ను ఒప్పందానికి కుదుర్చుకొని. ఇష్టానుసారంగా విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయడమే కాక... వాటిని ఎక్కడ ఏర్పాటు చేయాలనే స్పృహను మరిచారు. అందులో భాగంగానే క్లాక్ టవర్ సైడ్ వాల్ కు ఇనుప స్తంభాలను నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించి.. నిర్లక్ష్యంగా బ్రిడ్జి సైట్ వాల్ క్రింది భాగంలో ఏర్పాటు చేయడంతో ప్రజల ప్రాణాలను ప్రజల పెట్టాల్సి వస్తోంది. కాంట్రాక్టర్లు సొమ్ము చేసుకున్నారు. విద్యుత్ అధికారులు చేతులు దులిపేసుకున్నారు. మరి ప్రజల ప్రాణాలుకు దిక్కెవరు. ఇది గమనించాల్సిన అధికారులు నిర్లక్ష్యాన్ని వీడలేకున్నారు. ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరచి క్లాక్ టవర్ నుంచి సీఎంఆర్ షాపింగ్ మాల్ కాంప్లెక్స్ రహదారి గుండా సైడ్ వాల్ కు క్రింద భాగంలో ఏర్పాటుచేసిన ఇనుప విద్యుత్ స్తంభాన్ని తొలగించాలని నగర ప్రజలు కోరుకుంటున్నారు.

### నిర్లక్ష్యం నీడలో విద్యుత్ అధికారులు

క్లాక్ టవర్ నుంచి సీఎంఆర్ షాపింగ్ మాల్ రహదారి గుండా ఐరన్ బ్రిడ్జి సైడ్ వాల్ కు ఏర్పాటుచేసిన విద్యుత్తు స్తంభం ఐదు అడుగులు ఉండడంతో అటుగా వెళ్లే వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఏ క్షణంలోనైనా ప్రమాదం ముంచుకొస్తుందని వాహన చోదకులు తెలిపారు. ఆటో వాహనదారులు అద్దె ఆటోలను నడుపుకుంటున్నామని ప్రమాదవశాత్తు ఆ ఇనుప స్తంభానికి ఆటో లు ప్రమాదానికి గురవుతే రిపేర్ చేపించుకోవడానికి అధిక మొత్తంతో కూడుకున్నదని వారు వాపోయారు. రహదారి గుండా కారు ప్రయాణం చేసేటప్పుడు వాహనాలు ఒకదాని తర్వాత ఒకటి ముందుకు వెళ్లాలనుకున్నప్పుడు ఏ మార్పి గోడ వైపు గూండా వెళ్లాల్సి వస్తున్నప్పుడు ఇనుప విద్యుత్ స్తంభం తగిలి కారుకు డ్యామేజ్ అవుతుందని కారు అద్దె డ్రైవర్లు తెలిపారు.

## మొంథా తుఫాన్ ప్రభావం

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుండి బయటకు రావద్దు**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 28, (రిపబ్లిక్ న్యూస్):** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో "మొంథా" తుఫాను కారణంగా నంద్యాల జిల్లాలో విస్తృతంగా వర్షాలు కురుస్తున్నాయని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలెవరు అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుండి బయటకు రావద్దని విజ్ఞప్తి చేశారు. నంద్యాల జిల్లా వ్యాప్తంగా సరాసరి సగటు వర్షపాతం మూడు సెంటీమీటర్లు నమోదయిందని కలెక్టర్ తెలిపారు. అత్యధికంగా రుద్రవరం మండలంలో 5 సెంటీమీటర్లు, నంద్యాల అర్బన్‌లో నాలుగు సెంటీమీటర్లు, సిరివెళ్ల, గోస్పాడు, శ్రీశైలం, నంద్యాల రూరల్, ఆళ్లగడ్డ, మహానంది, కోవెలకుంట్ల, చాగలమర్రి, ఆత్మకూరు మండలాల్లో మూడు సెంటీమీటర్ల చొప్పున వర్షపాతం నమోదయిందన్నారు. తుఫాను ప్రభావం కారణంగా వర్షాలు మరో 3 రోజులు కొనసాగే అవకాశం ఉందని, ప్రజలు భద్రతా చర్యలు తప్పనిసరిగా పాటించాలి అని కలెక్టర్ విజ్ఞప్తి చేసారు. అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుండి బయటకు రావద్దు. విద్యుత్ స్తంభాలు, తెగిన విద్యుత్ తీగలు, వాగులు, వంకలు, చెరువులు, కెనాల్లు వంటి ప్రమాదకర ప్రదేశాలకు వెళ్లరాదన్నారు. మట్టిమిద్దెలలో నివాసం ఉండకుండా సురక్షిత పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని కలెక్టర్ సూచించారు. పశువులను సురక్షిత ప్రదేశాలకు తరలించి పశుసంపదను కాపాడుకోవాలన్నారు. తుఫాను, వర్షం సంబంధిత అత్యవసర పరిస్థితుల్లో వెంటనే కలెక్టరేట్లోని కంట్రోల్ రూమ్ నెంబర్ 08514 – 293903 కు ఫోన్ చేయాలని కలెక్టర్ సూచించారు.

## పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

**విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి - కలెక్టర్ డా. ఏ. సిరి**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 28)** పదవ తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి సూచించారు. మంగళవారం ఉదయం కలెక్టర్ డా. సిరి కోడుమూరు మండలంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా పాఠశాల వంటగదిని పరిశీలించి, కూరగాయల నాణ్యతను, భోజనాన్ని మెనూ ప్రకారం అందిస్తున్నారా అనే అంశాన్ని ప్రధానోపాధ్యాయిని ఇందిరాదేవి వద్ద అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు శుచిగా, రుచిగా, నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని సూచించారు. భోజన సిబ్బందికి వేతనాలు సకాలంలో అందుతున్నాయా అని కూడా విచారించారు. తరువాత పదవ తరగతి విద్యార్థినులతో ప్రత్యేకంగా మాట్లాడి, ఇంగ్లీష్‌లో వారి ప్రతిభను పరీక్షించారు. కొంతమంది విద్యార్థినులు తమ సామర్థ్యాలను మరింతగా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. విద్యా బోధనలో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకుని, బాగా చదివి అందరూ ఉత్తీర్ణులు కావాలని ప్రోత్సహించారు. ఉపాధ్యాయులతో మాట్లాడిన కలెక్టర్, విద్యార్థినులకు గుణాత్మక విద్య అందించే దిశగా మరింత కృషి చేయాలని ఆదేశించారు. పాఠశాలలో నీటి కొరత సమస్యను ఉపాధ్యాయులు ప్రస్తావించగా, డీఎంఎఫ్ నిధుల ద్వారా బోర్ ఏర్పాటు చేయించి వారం రోజుల్లో పరిష్కరించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని ఇందిరా దేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బయలు వీరభద్రస్వామికి ప్రదోషకాల అభిషేకం



**శ్రీశైల మండలం అక్టోబర్ 28 (రిపబ్లిక్ న్యూస్)** లోకకల్యాణం కోసం శ్రీశైలం దేవస్థానం లో శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలను జరిపించనున్నది. ప్రతీ మంగళవారం మరియు అమావాస్యరోజులలో బయలువీరభద్రస్వామివారికి ఈ విశేష అభిషేకం, అర్చనలను నిర్వహించబడుతున్నాయి.

బయలువీరభద్రస్వామివారు శివభక్తగణాలకు అధిపతి. అదేవిధంగా శ్రీశైలక్షేత్రపాలకుడుగా క్షేత్రానికి ఆరుబయట ఉండి, ఎటువంటి ఆచ్ఛాదన, ఆలయం లేకుండగా బయలుగా దర్శనమిస్తాడు కనుక ఆయనకు బయలువీరభద్రస్వామి అని పేరు వచ్చింది. ప్రసన్నవదనంతో కిరీట మకుటాన్ని కలిగి దశభుజుడైన స్వామివారు పది చేతులలో వివిధ ఆయుధాలతో దర్శనమిస్తాడు. స్వామివారికి క్రిందివైపున కుడివైపు దక్షుడు, ఎడమవైపు భద్రకాళి దర్శనమిస్తారు. ఈ స్వామిని దర్శించినంత మాత్రానే ఎంతటి క్లిష్ట సమస్యలైనా తొలగిపోతాయని, వ్యాధులు నశించి ఆయురారోగ్యాలు చేకూరుతాయని ప్రసిద్ధి. ముఖ్యంగా ఆగమసంప్రదాయంలో క్షేత్రపాలక పూజకు చాలా విశేషస్థానం ఉంది. క్షేత్ర పాలకుడికి పూజలు చేయడం వలన ఆ క్షేత్రంలో ఉన్నటువంటి భక్తులు ఎటువంటి భయం,బాధలు లేకుండా సుఖసంతోషాలతో ఉంటారు. మంగళవారం, ఆదివారం మరియు అమావాస్య రోజులలో చేసే వీరభద్రపూజ అనేక ఫలితాలు ఇస్తుందని ఆగమశాస్త్రాలు చెబుతున్నాయి. ఈ స్వామిపూజతో సకలగ్రహ అరిష్టదోషాలు, దుష్టగ్రహపీడలు తొలగిపోతాయి. అదేవిధంగా సంతానం, ఐశ్వర్యం మొదలైన అనేక శుభఫలితాలు చేకూరుతాయి. ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ, బిల్వోదకం, కుంకుమోదకం, హరిద్రోదకం, భస్మోదకం, గంధోదకం, పుష్పోదకం, శుద్ధజలాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించడం జరుగుతుంది.

# ప్రభుత్వం మద్దతు ధరకు పత్తి కొనుగోలు చేయబడును

**పత్తి రైతులు ప్రభుత్వ నిబంధనలు పాటించి తమ పత్తిని మద్దతు ధరకు విక్రయించుకోవచ్చు -జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్**

**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 29, (రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం పత్తి రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రైతులు పండించిన పత్తిని మద్దతు ధరకు కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ ఒక ప్రకటనలో తెలిపారు. రైతులకు మద్దతు ధర రూ. 8110/–ధర కోసం పత్తిలో తేమశాతం 8 శాతానికి మించకూడదు. ప్రతి 1 శాతానికి 81.10 రూపాయల ధర తగ్గుతుంది. పత్తిలో తేమశాతం 12 శాతం కంటే మించి ఉన్న పత్తిని సిసిఐ వారు ఎట్టి పరిస్థితుల్లోనూ కొనుగోలు చేయరు. రైతులు పత్తి పంటను ఇంటి వద్దనే ఆరబెట్టుకొని ఎండిన తర్వాత నాణ్యత గల పత్తిని మార్కెట్ యార్డుకు గాని సిసిఐ కొనుగోలు కేంద్రాలకు గాని తీసుకురావాలి.

రైతులు సీసీఐ కేంద్రానికి వచ్చేటప్పుడు తప్పకుండా తమ ఆధార్ కార్డు పట్టాదారు పాసు బుక్కు మరియు ఆధార్ కు అనుసంధానం కలిగిన మొబైల్ ఫోన్ ఓటిపి కొరకు



తీసుకురావాలి. రైతులు కాపాస్ కిసాన్ యాప్ ద్వారా ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్లోని గూగుల్ ప్లే స్టోర్ మరియు ఆపిల్ స్టోర్ లో ఉన్న కిసాన్ మొబైల్ యాప్ ను డౌన్లోడ్ చేసుకొని మీ స్లాట్ ని బుక్ చేసుకోవచ్చు.

**బుక్ చేసుకునే విధానం:**

1. కపాస్ కిసాన్ యాప్ ను డౌన్లోడ్ చేయండి. 2. మొబైల్ నెంబర్ మరియు ఓటీపీ ద్వారా లాగిన్ అవ్వండి. 3. లాగిన్ అయిన తర్వాత 2 వ ఆప్షన్ ఎంచుకొని స్లాట్ బుక్ చేసుకోండి. 4. స్లాట్ బుక్ ఆప్షన్ ఎంచుకున్న తర్వాత మార్కెట్ పేరు, జిన్నింగ్ మిల్లు పేరు, స్లాట్ తేదీ, సమయం మరియు ముఖ్యంగా రైతు అమ్ముకోవాల్సిన సరాసరి పత్తి క్వింటాళ్లు నమోదు చేసి నిర్ధారణ చేయండి. 5. రైతు నిర్ధారణ చేసిన తర్వాత స్లాట్ బుకింగ్ కన్ఫామ్డ్ అయినట్లుగా మెసేజ్ వస్తుంది. 6. రైతు స్లాట్ బుకింగ్ చేసుకున్న తర్వాత అనివార్య కారణాల చేత సిసిఐ కొనుగోలు కేంద్రమునకు రాలేని పక్షంలో 24 గంటల ముందే స్లాట్ క్యాన్సిల్ చేసుకోవచ్చును. జిల్లాలోని పత్తి రైతులందరూ పైన పేర్కొన్న సూచనలను అనుసరించి తమ పత్తిని మద్దతు ధరకు అమ్ముకోవచ్చునని జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ పై ప్రకటనలో పేర్కొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం

**- సదరం అప్పీల్ పునఃపరిశీలన క్యాంపులు వాయిదా**



**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 28, (రిపబ్లిక్ న్యూస్):** మొంథా తుఫాన్ ప్రభావం కారణంగా ఈ నెల 29, 30, 31 తేదీలలో జరగాల్సిన పునఃపరిశీలన క్యాంపులు వాయిదా వేయబడినట్లు డీఆర్డీఏ పీడీ శ్రీధర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆళ్లగడ్డ, ఆత్మకూరు, గడివేముల, గోస్పాడు, జూపాడుబంగ్లా, ఆత్మకూరు అర్బన్, బనగానపల్లి, బేతంచర్ల, చాగలమర్రి, డోన్, డోన్ అర్బన్, బండి ఆత్మకూరు మండలాల్లో ఎన్టీఆర్ భరోసా పథకం కింద అందజేయబడుతున్న సామాజిక భద్రతా మరియు వికలాంగుల పెన్షన్లకు సంబంధించిన సదరం అప్పీల్ పునఃపరిశీలన కొత్త తేదీలను త్వరలో మండల సచివాలయ సిబ్బంది ద్వారా పెన్షన్ లబ్ధిదారులకు నోటీసుల రూపంలో తెలియజేస్తామని ఆయన తెలిపారు. అందువల్ల, పై తేదీలలో పెన్షన్ లబ్ధిదారులు ఎవరూ హాస్పిటల్ లేదా క్యాంపు ప్రాంగణాలకు వెళ్లవద్దని విజ్ఞప్తి చేశారు. సంబంధిత ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు తగిన చర్యలు తీసుకుని, సచివాలయ సిబ్బంది ద్వారా డిసేబుల్ పెన్షనర్లకు సమాచారం చేరేలా చూడాలని శ్రీధర్ రెడ్డి సూచించారు.

## అవినీతి రహిత ఆంధ్ర ప్రదేశ్

# ప్రభుత్వఆశయం

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**టోల్‌ఫ్రీ నంబర్ 1064 గోడపత్రికను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**




**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 28, (రిపబ్లిక్ న్యూస్):** అవినీతి రహిత ఆంధ్రప్రదేశ్ సాధనలో భాగంగా టోల్‌ఫ్రీ నంబర్ 1064 గోడపత్రికను మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, ప్రజలు ఎక్కడైనా అవినీతి ఘటనలు గమనించినప్పుడు వెంటనే టోల్‌ఫ్రీ నంబర్ 1064 కు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ వ్యవస్థల్లో పారదర్శకత, సమర్థత పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. అన్ని శాఖల అధికారులు ప్రజలకు అవినీతి రహిత సేవలు అందించే దిశగా కృషి చేయాలని సూచించారు. "అవినీతి రహిత ఆంధ్ర ప్రదేశ్ %–% మన అందరి బాధ్యత" అని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు కృష్ణయ్య, ప్రభాకర్ లు పాల్గొన్నారు.

KARNATAKA AGRO CHEMICALS

As per the provision of S.O.2900 (E) In FCO 1985 issued by Ministry Of Agriculture and Farmers Welfare,New Delhi, we intend to Market the following 100% waterSoluble mixture fertilizers in Andhra Pradesh State.

PRODUCTS

| | |
|---|---|
| N:P:K 19:19:19 | N:P:K 20:20:20 |
| N:P:K 13:40:13 | N:P:K 06:12:36 |
| N:P:K 13:05:26 | N:P:K - B 18:46:00 - 0.25 |
| N:P:K-Zn:Mn:Fe:B 05:15:20 - 02:01:01:01 | |
| N:P:K-Zn:Mn:S 00:15:15 - 2.5:1.5:1.2 | |

KARNATAKA AGRO CHEMICALSNo.180, 1st Main Road, Mahalakshmi Layout Extension, Bengaluru - Karnataka - 560 086
Ph: 080-23497464, 23494406, 23497360
E-mail: multiplex@multiplexgroup.com

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

## తుఫాను ప్రభావం ఉన్నందున
# రైతులు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28( రిపబ్లిక్ న్యూస్ )** కౌడిపల్లి మండలం మహమ్మద్ నగర్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆర్డీఓ మహిపాల్ రెడ్డి డి.ఎస్.ఓ, నిత్యానంద్ డి ఎం సి ఎస్.జగదీష్ తాసిల్దార్ ఎంపీడీవో మండల వ్యవసాయ శాఖ అధికారులు తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పకడ్బందీ టీము వర్కుతో రైతులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా కొనుగోలు చేయాలని సూచించారు. రానున్న రోజుల్లో తుఫాను ప్రభావంతో జిల్లాలో వర్షాలు పడే అవకాశం ఉందని రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. తుఫాను తీవ్రత తగ్గేవరకు. కోతలు వాయిదా వేయడం వల్ల ధాన్యం పాడవకుండా ఉంటుందని, కోతలు కోయకుండా ఉంటే పంట త్వరగా ఆరడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యం రవాణా చేయాలని ఆదేశించారు. ధాన్యం రక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఆరుబయట ఉన్న ధాన్యం తడవకుండా రక్షణ చర్యలు తీసుకోవడంతో పాటు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. . అన్ని కొనుగోలు కేంద్రాల్లో టార్పలిన్స్ టా రైతులకు అందుబాటులో ఉంచాలని అన్ని సౌకర్యాలు కల్పించాలని సెంటర్ నిర్వాహకులను ఆదేశించారు. రాబోయే మూడు రోజుల్లో తుఫాను ప్రభావం ఉండే అవకాశం ఉందని రైతులు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఇప్పటివరకు జిల్లాలో 8,442 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని మరింత వేగవంతం చేయాలని ఆదేశించినట్లు తెలిపారు.%ర

%ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# వరి ధాన్యం పండించిన రైతుల బోనస్ ఏది

### రబి పంట బోనస్ వెంటనే చెల్లించాలి
### బీజేపీ నేతల డిమాండ్
### సబ్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేత




**తాండూరు, అక్టోబర్ 28 (రిపబ్లిక్ న్యూస్)** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సన్న వడ్లు పండించిన రైతులకు వెంటనే బోనస్ చెల్లించాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. రబీలో విక్రయించిన సన్న వడ్ల కు బోనస్ రూ 500 వెంటనే చెల్లించాలనీ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పటేల్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గోరెపల్లి సుదర్శన్, సాయి రెడ్డి, జిల్లా కార్యదర్శి పటేల్ విజయ్ కుమార్, వెంకట్ లు మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అని రైతులని మోసం చేస్తుందని అన్నారు. రైతులు పండించిన సన్న రకం వడ్ల కు బోనస్ రూ 500 ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఇప్పటివరకు అందించలేదని అన్నారు. పలు గ్రామాలలో పర్యటించిన బిజెపి నాయకులకు రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేసినట్లుగా పేర్కొన్నారు ఈ ప్రాంతంలో సుమారు వేలాది ఎకరాలలో పాడిపంట సాగు చేశారని రవి సీజన్లో విక్రయించినా కూడా ఇప్పటివరకు రైతులకు బోనస్ రాలేదని అన్నారు. పేద రైతుల పండించిన సన్నారకం వడ్లకు వెంటనే బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సంవత్సరంలో పండించిన రైతులకు వెంటనే ఇవ్వాలని లేదంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రామయ్య నాయక్ ,శివకుమార్, విజయ్ కుమార్ , తదితరులు ఉన్నారు

## త్వరలో నర్సాపూర్
## ఎకో పార్క్ కాటేజీలు ప్రారంభం: కలెక్టర్




**మెదక్ జిల్లా ప్రతినిధి కష్టపడి 28( రిపబ్లిక్ న్యూస్)** కాటేజీలు రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండా సురేఖ, గారి చేతుల మీదుగా త్వరలో ప్రారంభోత్సవానికి అటవీ శాఖ ఆధ్వర్యంలో చేస్తున్న ఏర్పాట్లను మంగళవారం కలెక్టర్ డీఎఫ్ఓ జోజి అటవీ శాఖ సిబ్బందితో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సాపూర్ ఎకో పార్క్ కాటేజీలు సాధ్యమైనంత త్వరగా యాత్రికులకు అందుబాటులోకి తీసుకు రావడానికి అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నారని తెలిపారునర్సాపూర్ ఎకో పార్కో యాత్రికుల సౌకర్యార్థం సుమారు 42 కాటేజీలు పి.పి.పి మోడ్ లో అటవీ శాఖ మరియు ప్రైవేట్ యాజమాన్య సహకారంతో నిర్మాణాలు పూర్తిచేసుకుని త్వరలో ప్రారంభించుకుని యాత్రికులకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. నర్సాపూర్ ఎకో పార్క్ ప్రకృతి ప్రేమికులను ఆకట్టుకుంటుందని, చూడ చక్కని ప్రాంతంగా వెలసిల్లుతూ యాత్రికుల మదిని కట్టిపడేస్తుందని ఆయన అన్నారు. ఎంతోమంది ప్రకృతి ప్రేమికులు, యాత్రికులు సెలవు దినాల్లో నర్సాపూర్ ఎకోపార్క్ సందర్శించి ఆహ్లాదకరమైన వాతావరణంలో కుటుంబ సభ్యులతో ఆ రోజంతా సంతోష దాయకంగా గడుపుతారని మరింత సౌకర్యాలు యాత్రికులకు కల్పించాలని ఉద్దేశంతో కాటేజీ నిర్మాణాలు ప్రభుత్వం చేపట్టిందని చెప్పారు.ఈ కార్యక్రమంలో డీఎఫ్ఓ జోజి అటవీ శాఖ అధికారులు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు

## మెదక్ ఎంపీ సహకారంతో సొంత గ్రామానికి
## కర్నూల్ బస్సు ప్రమాద మృతదేహాలు




**మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28 రిపబ్లిక్ న్యూస్)** మెదక్ జిల్లా మండలం శివాయిపల్లి గ్రామానికి చెందిన తల్లి ( సంధ్యారాణి ) బిడ్డ ( చందన ) గత మూడు రోజుల క్రితం హైదరాబాద్ నుండి బెంగళూరు వెళ్తుండగా మార్గమధ్యమంలో ఒక బైక్ బస్సును ఢీకొని మంటలు చెలరేగి సజీవ దహనం అయిన విషయం అందరికీ తెలిసిందే కాగా మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవిని రఘునందన్ రావు గారి చరవతో నిన్న రాత్రి స్వగ్రామమైన శివాయిపల్లి గ్రామానికి మృతదేహాలు రావడం జరిగింది. ఈరోజు వారి అంతక్రియల్లో పాల్గొని మరియు తధానంతరం హవేలీ ఘనపూర్ మండలం కుచనపల్లి గ్రామంలో భోజన్న గారి నరేందర్ రెడ్డి గారి తల్లి స్వర్గస్తులైనారు కావున వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులు వాల్డాస్ రాధా మల్లేష్ గౌడ్ గారు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈర్ల రంజిత్ రెడ్డి గారు మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి %మీచీ% రెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు గడ్డం కాశీనాథ్ గారు జిల్లా కార్యదర్శి కల్కి నాగరాజు గారు మాయ శంకర్ గారు మండల అధ్యక్షులు బెండే వీణ గారు నాయని ప్రసాద్ గారు హవేలీ ఘన్పూర్ మండలం అధ్యక్షుడు శ్రీనివాస్ గారు మండల ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్, సారా లక్ష్మణ్ గౌడ్ గారు మండల దళిత మోర్చా అధ్యక్షులు ప్రేమ్ కుమార్ గారు తదితరులు పాల్గొనడం జరిగింది.

## జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో జిల్లా బిజెపి నేతలు




**వికారాబాద్ జిల్లా అక్టోబర్ 28 (రిపబ్లిక్ న్యూస్)**జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థిని దీపక్ రెడ్డి నీ భారీ మెజార్టీ తో గెలిపించాలని వికారాబాద్ జిల్లా బిజెపి నేతలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మంగళవారం జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారం లో భాగంగా యూసుప్ గూడా, రహమత్ నగర్ లలో వికారాబాద్ జిల్లా బిజెపి నాయకులు ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో వికారాబాద్ జిల్లా కన్వీనర్ కర్ణం ప్రహ్లాద్ రావు, తోపాటు మాజీ జిల్లా అధ్యక్షులు అంజన్ కుమార్ గౌడ్, మాధవ రెడ్డి,రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు రమేష్ కుమార్ తదితరులు పాల్గొని ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థి దీపక్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాండు గౌడ్ కృష్ణ ముదిరాజ్ విజయభాస్కర్ రెడ్డి భద్రేశ్వర్ శ్రీహరి తదితరులు ఉన్నారు

## నూతన సీఐని కలిసి శుభాకాంక్షలు తెలిపిన బాన్సువాడ పట్టణ మైనారిటీ సెక్రెటరీ



**బాన్సువాడ న్యూస్ అక్టోబర్ 28 (ప్రజా రిపబ్లిక్)** కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణ నూతన సీఐగా ఇటీవల పదవీ బాధ్యతలు స్వీకరించిన తుల శ్రీధర్ ని మంగళవారం పోలీస్ కార్యాలయంలో కలిసి శాలువాతో సన్మానించి శు భాకాంక్షలు తెలిపిన బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ పట్టణ మైనారిటీ సెక్రెటరీ యండి. దావూద్

## రాయికల్ బిజెపి పట్టణ అధ్యక్షుడు
## కురుమ మల్లారెడ్డి రక్తదానం....



**రాయికల్ పట్టణం, అక్టోబర్ 28, ( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ బిజెపి అధ్యక్షులు కురుమ మల్లారెడ్డి అంతర్గామకు చెందిన వెంకట నర్సు అనే మహిళకు ఆపరేషన్ నిమిత్తము రక్తం అవసరమని తెలుపగా మల్లారెడ్డి ఓనెగెటివ్ బ్లడ్ ని 28వ సారి దానం చేయడం జరిగింది దీనిలో భాగంగా వీరిని డాక్టర్ ప్రశాంత్ కుమార్ రాయికల్ పట్టణ భారతీయ జనతా పార్టీ సభ్యులు రాయికల్ మండల ప్రజలు పద్మ సాలి మండల అధ్యక్షుడు గాజేంగి అశోక్ మండల బిజెపి అధ్యక్షుడు ఆకుల మహేష్ బిజెపినాయకులు బొమ్మకంటి రామ్ గోపాల్ మరియు శ్రీ వేదఆసుపత్రి సిబ్బంది అభినందించారు

## రామాజీపేటలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సింగల్ విండో అధ్యక్షులు ఏనుగు మల్లారెడ్డి ఉప అధ్యక్షులు బేతి మోహన్ రెడ్డి



**రాయికల్ పట్టణం,అక్టోబర్ 28, ( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామాజీపేట్లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్యాక్స్ ఛైర్మెన్ ఏనుగు మల్లారెడ్డి వైస్ చైర్మన్ బేతి మోహన్ రెడ్డి ప్రారంబించారు ఈ కార్యక్రమంలో సంఘ డైరక్టర్లు బేతి లక్ష్మి, మండల వసంత, బోడ భూమరాజం, గుండ నరేష్ నాయకులు బెజ్జంకి మోహన్, హరీష్ రావు, ఆకుల మహేష్, వాసరి రవి, బి. రాజశేఖర్, మందుల శ్రీనివాస్, వెంకటరెడ్డి, రాజేందర్, బతిని రాజేశం, నర్సయ్య, చింతలపల్లి గంగారెడ్డి, మందుల నరేష్, సిహెచ్ .గంగారెడ్డి, సంఘ సీఈఓ ఎలిగేటి రవికుమార్, సెంటర్ ఇంచార్జి సురేష్, పల్లికొండ మహేష్, కళ్యాణ్, మరియు రైతులు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## రాయికల్ ప్రనూతి కళాశాలలో మిషన్ పరివర్తన నష ముక్తి భారత్ అభియాన్




**రాయికల్ పట్టణం, అక్టోబర్ 28, ( రిపబ్లిక్ న్యూస్)** మిషన్ పరివర్తన ముక్తి భారత్ అభియాన్ డ్రక్స్ ఎస్ 2 డ్రీమ్స్ అండ్ గోల్స్ కార్యక్రమంలో భాగంగా రాయికల్ ప్రణుతి జూనియర్ కళాశాల, శ్రీనిధి జూనియర్ కళాశాలలో మాదకద్రవ్యాల పైన మరియు డ్రగ్స్ వినియోగం అక్రమ రవాణా చాలా పెద్ద మోతాదులో విచ్చలవిడిగా కొనసాగుతుందని మరియు డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలు తల్లిదండ్రుల ఆవేదన పిల్లలకు అవగాహన కల్పిస్తూ మాదకద్రవ్యాలకు అలవాటు పడిన వారిని పునరావాస కల్పించడం మాదకద్రవ్యాల నియంత్రణ వినియోగం నిషేధించడం అనే విషయాలపై అవగాహన కల్పించారు.అలాగే వాటి వినియోగం వలన పిల్లల భవిష్యత్తు పాతాళానికి దిగజారుతుందని పిల్లల భవిష్యత్తు బంగారు బాటలో ఉండాలని తెలియపరచి మాదకద్రవ్యాలపై ప్రతిజ్ఞ నిర్వహించారు. మరియు వ్యాసరచన పోటీలు నిర్వహించారు.మొదటి బహుమతి ఇల్లెందుల వరుణ్ రెండవ బహుమతి నాయిని అక్షయ మూడవ బహుమతిగా కొల్లూరి ఆకృతి కి అందజేశారు.ఇట్టి కార్యక్రమంలో చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ సురేష్ , కరుణశ్రీ , డిస్టిక్ మిషన్ కోఆర్డినేటర్ అశ్విని, శ్రీనిధి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి శివప్రసాద్, ప్రణతి జూనియర్ కళాశాల పి వెంకటేశ్వరరావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి మరియు ఉపాధ్యాయులు ఉపాధ్యాయునిలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇటిక్యాల మోడల్ స్కూల్లో నస ముక్తు బారత్ అబియాన్ సమావేశం




**రాయికల్ పట్టణం, అక్టోబర్ 28, ( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల తెలంగాణ మోడల్ స్కూల్ లొ నష ముత్తు భారత అభియాన్ కార్యక్రమం జరిగింది ప్రిన్సిపాల్ కె సంతోష్ కుమార్ అధ్యక్షతన నషా ముక్తు భారత్ అభియాన్ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా సీడీపీఓ జగిత్యాల ఎ మమతా మాట్లాడుతూ డ్రగ్స్ పట్టణాలు దాటి పల్లెలు ప్రవేశించి యువత చెడు వ్యసనాలు బానిస అవుతున్నారు. అని డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ పాటు పడాలని అవగాహన కల్పించారు ముఖ్యంక విద్యార్థి దశ నుండి మంచి భవిష్యత్తును సాధించాలంటే చెడువేసనలకు అలవాటు పడద్దని విద్యార్థులకు హితావు పలికారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు సూపర్వైజర్ లు సువర్ణ, భాగ్య, డిహెచ్ ఇడబ్ల్యు నరేష్ పాల్గొన్నారు.

## మూట పెళ్లిలో వరి ధాన్యము కొనుగోలు కేంద్రం ప్రారంభించిన సింగల్ విండో అధ్యక్షుడు ఏనుగు మల్లారెడ్డి



**రాయికల్ పట్టణం,అక్టోబర్ 28, ( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధి మూట పెళ్లి మరియు కొత్తపేట గ్రామాలలో నేడు పరిధాన్యం కొనుగోలు కేంద్రాలను రాయికల్ సింగల్ విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు భూమరాజు నరేష్ మాజీ ఎంపీటీసీ మందుల శ్రీనివాస్ యూవజన నాయకులు ఎలేటి రాజేందర్ రెడ్డి మాజీ సర్పంచ్ బెక్కం తిరుపతి బుచ్చన్న వెంకట్ రెడ్డి కళ్యాణ్ నరేష్ సీఈఓ రవి తదితరులు పాల్గొన్నారు